విశాలాంధ్ర చందా వివరాలు

	ఎజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7-50	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★ Regd. No. H/V347

విశాలాంధ్ర

పంపుటి 25 పంచిక 205 | విజయవాడ 12-11-75 బుధవారం | 6 పేజీలు 25 పైసలు

206877

రెండవ ఉపగ్రహ ప్రయోగంపై చర్చలు

బెంగుళూరు, నవంబర్ 11

రెండవ భారతీయ ఉపగ్రహాన్ని ప్రయోగించటంపై భారత - సోవియట్ యూనియన్ మధ్య నేడిక్కడ ప్రాథమిక చర్చలు ప్రారంభమయ్యాయి.

సోవియట్ యూనియన్ ప్రతినిధివర్గంలో యిరవై సభ్యులు భారత శాస్త్రీయ ఉపగ్రహ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ యు.ఆర్. రావుతో చర్చించారు.

పట్టణ ఆస్తుల సామాజికీకరణ ముసాయిదాబిల్లుకుతుదిరూపం

రేడియోప్రసంగంలో ప్రధాని శ్రీమతి గాంధీ వెల్లడి

జాతిరుగ్మతలకు అత్యవసరపరిస్థితి ఘాటైనమందని వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 11

పట్టణ ఆస్తుల సామాజికీకరణ చట్టం ముసాయిదాను ప్రభుత్వం తుది రూపం యిచ్చిందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ప్రకటించారు.

ఆ సమస్య చాల క్లిష్టమైనదైనందున చట్టం తీసుకురావడంలో ఆలస్యం అవుతోందని రేడియోలో ప్రసారం చెయ్యబడిన 'ప్రధాని ప్రసంగం అనే' కార్యక్రమంలో ఆమె చెప్పారు. ఒక పట్టణానికి, మరొక పట్టణానికి సంబంధించిన పరిస్థితులలో ఎన్నో తేడాలు వున్నాయి.

అత్యవసర పరిస్థితి ప్రకటనకు దారితీసిన పరిస్థితులను వివరిస్తూ, దేశంలో ఏర్పడిన రుగ్మతకు అది చేయదగ్గ మాత్రవంటిదని తన 50 నిమిషాల ప్రసంగంలో ప్రధాని చెప్పారు. దానితర్వాత కొద్ది కాలానికే ప్రారంభించిన ఆర్థిక కార్యక్రమంవల్ల వత్తిళ్లు కలుగుతున్నాయని చెప్పారు.

అత్యవసరపరిస్థితి ప్రకటనకు ముందు కొద్ది నెలలో దేశం ఎదుర్కొనవలసివచ్చిన తీవ్ర సవాళ్లను గురించి మాట్లాడుతూ, తనను పదవినుంచి తొలగించి కేంద్రాన్ని స్తంభింపచేసేందుకు అలహాబాద్ హైకోర్టు తీర్పు ప్రతిక్షేపానికి నూతన అవకాశం కలగచేసిందని ఆమె చెప్పారు

అలహాబాద్ హైకోర్టు తీర్పు ప్రకటనకు ముందుకూడా ఆందోళన కొనసాగుతోంది. ప్రతిపక్షం దేశాన్ని అస్థిరంగా చిత్రించిందనీ, అందులోకూడా తనపై వివరీతమైన నిందా ప్రచారం కొనసాగించారనీ తెలిపారు

ప్రధాని పదవిని అప్రతిష్టపాలుచేయడం ద్వారా యావత్తు జాతినీ అప్రతిష్టపాలుచేయడం అతడ్వమ ఏకైక లక్ష్యంగా కనబడుతోందనీ ఆమె చెప్పారు అహింసా వాతావరణపట్ల విశ్వాసం కలవారుకూడా ఆ ఉద్యమంలో కలిసిపోయారనీ కొందరు అమాయకంగానే హింసావాదులతో కలిశారనీ తెలిపారు

భారతదేశ అభివృద్ధి అంటే ఎన్నడూ యిష్టపడని కొన్ని విదేశీ శక్తులు కుట్రలతో అవసరమైన శక్తులు కలిసిపోయే తీవ్ర ప్రమాదం ఏర్పడిందని తెలిపారు. అందేకాదు, దేశపరిస్థితులలో క్రమంక్రమం రాహిత్య పాతావరణం ఏర్పడింది కొంత మంది తమ స్వప్రయోజనాలదృష్టితో మాత్రమే ఆలోచిస్తున్నారు.

అత్యవసర పరిస్థితి ప్రకటించడం ద్వారా ప్రభుత్వం అతిగా వ్యవహరిస్తోందని కొంతమంది ప్రజలు భావించారు గుజరాత్, బీహార్‌లలో జరిగిన ప్రయోగం ద్వారా ఒక తిరుగుబాటు ఎన్నికైన ప్రతినిధుల చేత రాజీనామాలు యిప్పించడం, శాసనసభలను రద్దు చేయవలసిందిగా కోరడం, ప్రభుత్వం అక్రమంగా వ్యవహరించిందన్న ఆరోపణను రుజువు చెయ్యడంలేదని చెప్పారు

ప్రస్తుత పరిస్థితుల్లో అంతర్యుద్ధమైపోతున్న ప్రమాదాన్ని జాతీయ ప్రతిక్షణం పక్షమంగా ఆవగాహన చేసుకున్నట్లుకాదు. మన సరిహద్దు దేశంలోను మనకు దూరంగా వున్న దేశంలోను ప్రభుత్వాలు ఏ విధంగా జాతి వ్యతిరేక శక్తులతో మాట్లాడుతూ వచ్చాయో వివరించారు.

రాజన్న ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని ప్రకటించవలసివచ్చిందని ప్రధాని శ్రీమతి గాంధీ, కొంతమంది భారతదేశ మిత్రులు కూడా అర్థంచేసుకోలేకపోయారు భారత దేశంలో ఎదుర్కొన్నట్టుగా ఎదుర్కొనే ప్రమాదం పొడసూపినప్పుడు ఎవరైనా ఇలాగే చేస్తారని కొందరు ప్రకటనలు చేశారు

(మిగతా 4 వ పేజీలో)

ఉత్పాదకశక్తితో బోనస్ ముడి

న్యూఢిల్లీ నవంబరు 11

యావత్‌జాతి ప్రయోజనం దృష్ట్యా బోనస్‌ను ఉత్పాదక శక్తితో జోడించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ప్రకటించారు.

జాతి నుద్దేశించి ఈ రాత్రి రేడియో ప్రసంగిస్తూ, ఇటీవల జారీచేసిన బోనస్‌ను అర్థినెన్సు కార్మికవర్గంలో కొంత అసమ్మతి కలిగించి వుండివచ్చునని ఆమె అన్నారు. అయితే ఉత్పత్తి పెంపుదల తక్షణావసరమని ఆమె చెప్పారు. కార్మికవర్గ హక్కులు గూర్చి ప్రభుత్వానికి పూర్తిగా తెలుసునని, వారి ప్రయోజనాల రక్షణకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని శ్రీమతి గాంధీ చెప్పారు.

హైద్రాబాద్‌లో ప్రధాని పర్యటన

భావసారూప్యతగల పార్టీలకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, నవంబరు 11

ఈ నెల 17 వ తేదీన స్థానిక లాల్‌బహదూర్ స్టేడియంలో జరిగే ప్రధాన మంత్రి బహిరంగసభకు పెద్ద సంఖ్యలో ప్రజలను సమీకరించి ప్రధాని పనస్వాతత్ర మిత్వ వదనిందిగా భావ సారూప్యతగల పార్టీలకు, 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని బలపరచే వారందరికీ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు విజ్ఞప్తి చేశారు

17 వ తేదీ సాయంత్రం గం 4-40 నిమిషాలకు ప్రధాని బహిరంగసభలో ప్రసంగిస్తారని ఆయన తెలిపారు

పట్టణాలలోని మారుమూల ప్రాంతాల ప్రజలుకూడా అధికసంఖ్యలో సభకురావాలని ప్రధాని పిలుపునిచ్చారని ఆయన అన్నారు. ఆ పిలుపు ఎంతగా విజయవంతం చేయవలసినదిగా అడుగుకోరారు.

రాజధానిలో ప్రధాని కార్యక్రమం వివరాలు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, నవంబరు 11

రాష్ట్ర రాజధానిలో ఒక రోజుపర్యటనకు గాను యీనెల 17వ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఇక్కడకు వస్తున్న సందర్భంగా పరంగ స్వాగతమిచ్చేందుకు సిద్ధమైతున్నట్టు జరుగుతున్నాయి.

ఇంటర్‌నేషనల్ సెంటరు వున్న టూరిస్ట్ ఇండియా 20 అంశాలతో వ్యాపారసుందరంగా అలంకరిస్తున్నారు. ఆ అర్థంలపై ప్రధాని పరిపాలించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని రూపొందిస్తారు

జంటనగరాలకు చెందిన శాసనసభ్యులు, ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకులు కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెస్‌కుచెందిన వివిధ ప్రజాసంఘాల నాయకుల సమావేశంలో జరుగుతున్న యీ ఏర్పాట్లను గూర్చి చర్చించడం జరిగింది

నేడిక్కడ జరిగిన మా సమావేశానికి కొంతమంది మంత్రులు హాజరయ్యారు,

ప్రధాన మంత్రి శ్రీమతి గాంధీ ప్రత్యేకంగా శివరామవరిలోని సర్దార్ వల్లభాయి పటేల్ జాతీయ పోలీసు అకాడెమీ నూతన ఆవరణకు ప్రారంభోత్సవం చేస్తారు. ఉదయం గం 10 40 నిలబ సైనిక వందనం స్వీకరిస్తారు

పోలీస్ అకాడెమీ డైరెక్టర్ శ్రీ యస్. యం. దయాస్ ఇక్కడకు వైస్రాయిగా వెళ్లడింపారు

పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసం

(మిగతా 3 వ పేజీలో)

అరుణా అసఫాలి, ధార్ ప్రభృతులకు నెహ్రూ అవార్డులు

న్యూఢిల్లీ, నవంబరు 11

అఖిలభారత మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ప్రముఖ సంఘసేవకురాలు శ్రీమతి అరుణాఅసఫాలీకి 1975 సంవత్సరం నెహ్రూ యవర్ అవార్డు లభించింది. ప్రముఖ ఉర్దూకవి ఫైజ్‌అహ్మద్‌తోపాటు మరో 20 మందికికూడా నెహ్రూ అవార్డులు ప్రకటించారు

కాశ్మీర్ సోవియట్ స్నేహసహకారాల సమితికు ప్రసంద కాంతికి గణనీయమైన కృషి చేసినందుకు వారికి ఈ బహుమతులను ప్రకటించారు

సోవియట్‌లో భారత మాజీ రాయబారి కె. కేశవ్ డి. పి ధార్, రష్యన్ భాషా పండితుడు కీర్తి శేషులు బినయ్‌కుమార్‌కూడా బహుమతులు పొందినవారిలో వున్నారు

సోవియట్ లాండ్ నెహ్రూ అవార్డుల కమిటీ అధ్యక్షులు శ్రీ కె పి యస్ మేనన్ అవార్డులను ప్రకటిస్తూ నవంబరు 15 వ తేదీన ఉప రాష్ట్రపతి శ్రీ బి. డి. జట్టి బహుమతులను అందజేస్తారని అన్నారు

శ్రీమతి జయశ్రీ, శ్రీ గజారియా, శ్రీమతి ఇలామిత్ర, డాక్టర్ శివకుమార్ మిశ్రా, శ్రీ వి. వి. రాఘవన్, శ్రీ నమ్‌దేవ్‌దలాల్ శ్రీ బాబూసింగ్ చౌహాన్, డాక్టర్ హరప్రసాద్ మిశ్రా, శ్రీ సుభాష్ నమాజ్‌దార్, శ్రీ కె. సామసుందరం, శ్రీ శ్రీకాంత్‌లు రు, 1500 చొప్పున అడిషనల్ అవార్డులను గెల్చుకున్నారు.

బొంబాయికి చెందిన కుమారి సుజాత హెచ్. సక్లికర్, న్యూఢిల్లికి చెందిన కుమారి రేఖాయన్ గొన్నై హైదరాబాదుకు చెందిన కె. వి. ప్రసాద్. ఇరోడ్ నుంచి చెందిన చంద్రశేఖరాంతిరాజా, బాలల పెయింటింగ్ అవార్డులను గెల్చుకున్నారు. ఈ బాలలు 1976 వేసవిలో నల్ల సముద్రతీరానగల ఆర్టెక్ రోయింగ్ పయనికి క్యాంపులో నెల రోజులు గడిపేందుకు వీలు కల్పించబడుతుంది.

విజయవాడలో సిగరెట్ల కొరత

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, నవంబరు 11

విజయవాడ పొగాకు ప్రియులు సిగరెట్లకొరత నెదుర్కొంటున్నారు.

పిల్లరు సిగరెట్లు దాదాపుగా అదృశ్యమయ్యాయి, కొన్ని బ్రాండ్ల సిగరెట్లకు గిరాకీ లేకపోవటంలో గిరాకీవున్న బ్రాండ్లను కొన్నిచోటనేలేకుండా పోయినట్టు తెలిసింది

కొన్నిచోట్ల పిల్లర్ సిగరెట్లను అధిక ధరలకు అమ్ముతున్నారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుని రాజీనామా

కేంద్రనాయకత్వం యింకా నిర్ణయం తీసుకోనిస్థితి

న్యూఢిల్లీ, నవంబరు 12

యూత్ కాంగ్రెస్ అధ్యక్షపదవికి శ్రీ ప్రియరంజన్‌దాస్ మున్షి రాజీనామాను సంబంధించి కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం ఇంకా ఒక నిర్ణయం తీసుకోలేదు

శ్రీ మున్షి రాజీనామా ఇంకా పరిశీలనలో వుందని ఎ ఐ సి సి ప్రధాన కార్యదర్శి శ్రీ వి. నరసింహారావు నేడిక్కడ తెలిపారు.

నవంబరు 8 వ తేదీన శ్రీ దాస్‌మున్షి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దేవరాజ్ అర్స్‌కు రాజీనామాను సమర్పించిన విషయం వారితులకు విదితమే

ఎన్నికల బెంగాల్‌లో ఎదిచేయాలని తాను భావిస్తున్నానని, యూత్ కాంగ్రెసు నాయకత్వ బాధ్యతలు నిర్వహించలేనని శ్రీ మున్షి కాంగ్రెసు అధ్యక్షునికి వ్రాసి లేఖలో పేర్కొన్నట్లు తెలుస్తున్నది

బంగ్లాదేశ్ సాయుధ దళాల్లో విభేదాలు

బారక్‌లకు వెళ్ళేందుకు సైన్యాల నిరాకరణ

కలకత్తా నవంబరు 11

బంగ్లాదేశ్ సైన్యంలో విభేదాలున్నాయి. సాయుధ దళాలు రెండు గ్రూపులుగా చీలి వున్నాయి అని ఢాకానుండి నేడిక్కడకు వచ్చిన కొందరు ప్రయాణీకులు చెప్పారు.

ఈ అంశంపై దాదాపు ప్రయాణీకులందరూ ఏకాభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

ఉన్నతస్థాయి సైనికాధికారులు సాయుధ దళాలలో క్రింది తరగతుల వారినిగురించి భయపడుతున్నారు. వీరు ఇప్పటికే కొందరు సీనియర్ అధికారులను హత్యచేశారని వారు చెప్పారు.

సాయుధ దళాలలో క్రింది తరగతులవారు తమ స్థానాన్ని పదిలపరచుకుంటూ ప్రత్యర్థి గ్రూపు అధికారుల ఆదేశాలను భేఖాతరుచేయటంలేదు. బారక్‌లకు తిరిగివెళ్ళ వలసిందిగా సైనిక దళాలకు పదే పదే విజ్ఞప్తులు చేసినప్పటికి ఫలితం లేకపోయింది సైన్యంలో ఎక్కువమంది ఇంకా బారక్‌ల వెలుపలనే వున్నారని వారు తెలిపారు

ఢాకాలో అంతా మామూలుగానే జరిగిపోతున్నట్లు కనిపిస్తుంది. వాస్తవ పరిస్థితి ఆ విధంగా నేలేదు పరిస్థితి అస్థిరంగా వుంది. ఏ గంటలో ఏమి జరుగనుందో ఎవరూ చెప్పలేరు అని ఒక ప్రయాణీకురాలు చెప్పారు

ఢాకాలో నిన్న జాతీయ సమాజతంత్ర దళ ప్రదర్శన జరపటానికి చేసిన యత్నాలను అతికారులు నమ్ముచేశారని కొందరు ప్రయాణీకులు చెప్పారు.

ఢాకాలో కర్ఫ్యూ

ఢాకా, నారాయణ్‌గంజ్ ప్రాంతాలలో బంగ్లాదేశ్ కాలమానం ప్రకారం నేటి రాత్రి 11 గంటలనుండి 6 గంటలవాటు కర్ఫ్యూ విధించబడింది

అక్రమంగా ఆయుధాలను కలిగివున్నందుకుగాను గత 24 గంటలలో 11 మందిని అరెస్టు చేశారు ఆయుధాలలో జరిపిన దాడులలో పెద్ద మొత్తంలో ఆయుధాలు, ప్రేలుడు పదార్థాలను స్వాధీన పరచుకోవటం జరిగింది అని బంగ్లాదేశ్ రేడియో తెలిపింది.

పేదలరుణాలకు ప్రజాప్రతినిధుల హామీ

గుంటూరులో శ్రీ ఓబులరెడ్డి సూచన

గుంటూరు, నవంబరు 11

బ్యాంకులు పేద వర్గాలకు రుణాలు ఇచ్చే సందర్భంలో ప్రజా ప్రతినిధులు హామీగా వుండాలని రాష్ట్ర గవర్నర్ శ్రీ ఓబులరెడ్డి నేటి ఉదయం వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన సభలో ప్రసంగిస్తూ అన్నారు.

పంచాయతీరాజ్ గజెట్టింగ్ పండర్భంగా బ్యాంకులు రుణాలు ఇస్తున్న తీరుగా సంవత్సరం పొడువునా రుణాలు యిస్తే ఆర్థిక వెనుకబాటుతనం పుండిపోదని ఆయన అన్నారు.

పంచాయతీరాజ్ వ్యవస్థ కేవలం పదవే ప్రజాస్వామ్య విజయం అభివర్ణించుకుంది, వెనుకబాటుతనాన్ని నిర్మూలించుటకే మహాత్మాగాంధీ పండిట్ నెహ్రూ శ్రీమతి ఇందిరాగాంధీ పంచాయతీరాజ్ వ్యవస్థను రూపొందించారని అన్నాడు

శ్రీమతి గాంధీ ప్రకటించిన ఆర్థికకార్యక్రమాన్ని పక్రమంగా అమలు జరిగితే, 10 20 సంవత్సరాల్లో ఆర్థిక బలహీనతలను అధిగమించవచ్చునని ఆశాభావం వ్యక్తం చేశారు

ఎత్తుకు రోడ్లు నవనాలకు మంత్రి శ్రీ రమణమోలు వెంకట్రావు అధ్యక్షత వహించారు

శ్రీ వెంకట్రావు ప్రసంగిస్తూ గుంటూరు జిల్లాలో ఎత్తుకోత్సవము జరిగే యీ 10 రోజుల్లో 10 వేల మంది యాత్రికులను పట్టాలు, ధూపములకు ఎట్టాలు యివ్వ నంకల్పించినట్లుగా తెలియచేశారు.

పట్టాల పంపిణీ

ఇప్పటి 1715 మంది నిరాశ్రయ స్థలాలకు పట్టాలు, తేనాలి కేంద్ర సహకార బ్యాంకు పాలనపరిక్రమ అభివృద్ధికై 167 ప్రాథమిక సొసైటీలకు మంజూరుచేసిన రు 2 65 లక్షలకు చెక్కులు, 31 మంది జాతర్లకు రు. 10 చేలు విలువచేసే సైలాన్‌దారాన్ని, బలహీన వర్గాలకు చెందిన 725 మందికి రు 30 68 లక్షల రుణాలు, 20 మందికి పాడిపశువులు నలుగురికి పట్టా మిషన్లు గవర్నర్ పంచిపెట్టారు

కలెక్టర్ శ్రీ కె ఎస్ శర్మ మాట్లాడుతూ పేదల ఇళ్ళస్థలాలు సమకూర్చడానికి రు 20 లక్షల 88 వేలు వేటాయించినట్లు తెలిపారు.

జిల్లాపరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ నూతలపాటి హనుమంతరావుకూడా ప్రసంగించారు.

మున్సిపల్ కమిషనర్ శ్రీ జి నారయ్య స్వాగతం చెప్పగా, వందేమాతరం అధికారి వందన సమర్పణ చేశారు.

అంతకు ముందు గవర్నరు గాంధీ పార్కులో నెహ్రూ యువక కేంద్ర భవనాలకు శంఖుస్థాపన చేశారు.

ప్రభుత్వ అసువత్రిని సందర్శించి, వివిధ విభాగాలను పరిశీలించారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సభలో ప్రసంగిస్తూ కోర్టుల భవనాలకు, బార్ రూంలు, న్యాయమూర్తుల క్వార్టర్సుకు ఈ సంవత్సరం రు 30 లక్షలు కేటాయించబడిందని తెలిపారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ జి సీతారామారావు స్వాగతం చెప్పారు.

జిల్లా జడ్జి శ్రీ రామాంజలనాయుడు సభకు అధ్యక్షత వహించారు

మంగళగిరిలో గవర్నర్

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ యస్ ఓబులరెడ్డి మంగళగిరిలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాన్ని యీ రోజు ఉదయం 9½ గంటలకు సందర్శించారు

దేవాలయం సిబ్బందివద్ద దేవస్థానం వారు గవర్నర్‌కు స్వాగతం చెప్పారు

గవర్నర్‌కు స్వాగతం చెప్పిన వారిలో దేవాలయ ధర్మకర్తలు, మంగళగిరి మునిసిపల్ చైర్మన్ శ్రీ గోళి గోపాలరావు పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ గుజ్జల గంగాధర రెడ్డి గుంటూరు కలెక్టరు శ్రీ కర్మ, మేనేజింగ్ ట్రస్టీ శ్రీ లక్ష్మీకాంతారావు తదితరులు వున్నారు.

ట్రంకు రోడు నుండి, దేవస్థానం వరకు నిహెచ్. కనకయ్య హైస్కూలు విద్యార్థులు, స్కౌట్సు, గైడ్స్, జూనియర్ రెడ్ క్రాస్ బృందాలు తమ తమ బ్యానర్లతో స్వాగతం చెప్పారు.

దేవస్థానం అధికారి సంబంధించినంత వరకు 1.19 ఎకరాలు 37 సెంట్లమేట్టు, 2.20 ఎం 67 సెం॥ మాగాణి 1 ఎం 38 సెం॥ ఇండస్థలాలకు సంబంధించిన స్థలంవున్నది, దీని వార్షిక ఆదాయం రు, 1 లక్ష 70 వేలు (వి.వి)

ఆస్ట్రేలియా మంత్రివర్గం బర్తరఫ్

కాన్‌బెర్రా నవంబరు 11

ఆస్ట్రేలియా లేబరు పార్టీ ప్రభుత్వాన్ని గవర్నర్ జనరల్ జాన్ కెర్ నేడు అధికారం నుండి తొలగిస్తూ ఎన్నికలు జరిగేవరకు అస్థిర్య ఎదుర్కొన్నిన్ ఏర్పాటు చేయవలసిందిగా ప్రతిపక్షపార్టీ నాయకులు మాల్కమ్ ఫ్రాసెర్‌ను కోరారు

అయితే గవర్నర్ జనరల్ తన నిర్ణయాన్ని ప్రకటించిన ఒక గంట తర్వాత లేబర్‌పార్టీ ప్రధానమంత్రి విట్లమెంటిలో నూతన ప్రభుత్వంపట్ల విజయవంతంగా అవిశ్వాసతీర్మానాన్ని ఆమోదించేయటంతో గత బుధ వారాలుగా ప్రభుత్వ కార్యకలాపాలను సంభవించిన రాజ్యాంగ సంక్షోభం నూతన మలుపు తిరిగింది

నిరసన ప్రదర్శనలు

గవర్నర్ జనరల్ నిర్ణయం ప్రకటించిన వెంటనే పార్లమెంట్ ముందుకి వేలాదిమంది విట్లం ప్రభుత్వానికి తోడ్పాటుగా పెద్ద ప్రదర్శన జరిగింది.

లేబర్ ప్రభుత్వం బర్తరఫ్‌కు నిరసనగా పార్వతిక సమ్మెకు పిలుపివ్వాలని వాటర్ సైడ్ కార్మికులు డిమాండ్ చేశారు.

కోపోద్రిక్తులైన ప్రదర్శకులు ప్రతిపక్ష నాయకులు ఫ్రాసెర్‌ను గేళి చేశారు.

రేవు కార్మికులు నౌకలనుండి బయట కొచ్చి దేశవ్యాపితంగా సమ్మెను ప్రారంభించారు

సిడ్నీసాక్ ఎక్స్ఛేంజీలో ధరలు వివరీతంగా పెరిగిపోయాయి. లేబరీ ప్రభుత్వాన్ని కొలగించాలని చాలకాలంగా అనేకమంది వ్యాపారులు కోరుతున్నారు.

విచ్ఛిన్నశక్తులకువ్యతిరేకంగా ఆఫ్రో-ఆసియాదేశాలఐక్యత

శాంతి, సంఘీభావసంఘం కార్యాలయం ప్రారంభిస్తూ విదేశాంగమంత్రి శ్రీ చావన్ ప్రభృతుల విజ్ఞప్తి

న్యూఢిల్లి, నవంబరు 10

నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలయొక్క వర్తమాన ప్రసంధాయొక్క ఐక్యతను ఎస్థిరతను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్న విచ్ఛిన్న శక్తుల కవ్వింపులను శక్తివంతంగా ఎదుర్కొనేందుకు ఆఫ్రోఆసియా దేశాలు ఐక్యంగా నిలబడాలని విదేశాంగమంత్రి శ్రీ వై. బి. చావన్ విజ్ఞప్తి చేశారు.

అఖిల భారత శాంతి సంఘీభావసంఘం

(మిగతా 4 వ పేజీలో)

అజ్ఞాత నాగాలతో చర్చల్లో అంగీకారం

షిల్లాంగ్, నవంబరు 11

అజ్ఞాత నాగా సంస్థల ప్రతినిధివర్గం, ప్రభుత్వాల మధ్య రెండు రోజులుగా జరుగుతున్న చర్చలలో మౌలిక అంశాలపై అంగీకారం కుదరటంతో 20 సంవత్సరాల నాగా సమస్య దాదాపు పరిష్కారమయింది.

రాజ్‌భవన్‌లో యీ రోజు ముగిసిన చర్చల అనంతరం సంయుక్త ప్రకటనను నాగాలాండ్ గవర్నర్ శ్రీ యల్ పి సింగ్ విలేకరులకు అందచేశారు. చర్చలు ఫలితంగా మౌలిక అంశాలపై అంగీకారం కుదిరిందని శ్రీ సింగ్ అన్నారు.

ఒప్పందం అమలుకు అవకాశం కల్పించేందుకుగాను చట్టాల వ్యతిరేక వార్యవహారాలను నిరోధక చట్టం అమలును నిలిపివేయటానికి గవర్నరు అంగీకరించారు.

ఈరోజు ఉదయం గవర్నరీకు నాగాల ప్రతినిధులకు మధ్య ఎటువంటి మధ్యవర్తులు లేకుండా చర్చలు జరిగాయి. చర్చలలో నాగాలాండ్ శాంతిసమితిసభ్యులుకూడ కొంత సేపు పాల్గొన్నారు.

ఒప్పందం కుదిరిన మౌలిక అంశాలను గవర్నర్ వివరించలేదు

అయితే నాగాలాండ్‌కు సార్వభౌమాధికారం కల్పించాలని డిమాండ్ చేయటమనే చర్చలకుముందే అజ్ఞాత నాగాలు తెలియచేసినట్లు తెలుస్తున్నది.

అరుగురు సభ్యుల అజ్ఞాతనాగాల ప్రతినిధి వర్గ నాయకులు, ఫిజో సోదరులైన శ్రీ కె. వి. యుల్ విలేకరులతో మాట్లాడుతూ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నదానికి మించి తాము చెప్పలేనన్నారు.

పార్లమెంటరీ పైన ఒప్పందం కుదిరినందుకు చాల సంతోషంగా వున్నదని, ఎటువంటి వ్యతిరేకత లేకుండా కుదిరిన రాజీగా ఒప్పందాన్ని గవర్నర్ అభివర్ణించారు

రాబోయే రెండు సంవత్సరాల్లో 4 లక్షల స్కూటర్ల ఉత్పత్తి

హైద్రాబాద్‌లో శ్రీ ఎ. సి. జార్జి వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, నవంబరు 11

రానున్న రెండు, మూడు సంవత్సరాలలో దేశంలో మొత్తం 4 లక్షల స్కూటర్లు ఉత్పత్తి కానున్నవని భావిస్తున్నట్లు కేంద్ర పరిశ్రమలశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎ సి జార్జి నేడిక్కడ చెప్పారు

రాజధానికి సమీపంలోని పటాంచెరువు పారిశ్రామికవాడలో స్కూటర్స్ ఇండియా వారి ఆంధ్ర ఎస్టేట్ కర్మాగారం ఉత్పత్తి చేసిన మొదటి ద్యాబ్ స్కూటర్లను విడుదల చేస్తూ ఆయన పై విషయం చెప్పారు.

1979 నాటికి దేశంలో 14 లక్షల స్కూటర్ల అవసరం వుంటుందని ప్రభుత్వం

(మిగతా 3 వ పేజీలో)

ఐ.రా.సలో అమెరికా దురహంకారానికి మరోసారి చెంపపెట్టు

యూదు మతతత్వాన్ని ఖండిస్తూ జనరల్ అసెంబ్లీ తీర్మానం

ఐ. రా. స. నవంబరు 11

"యూదు మతతత్వం ఒక విధమైన జాత్యహంకారం, జాతి వివక్ష" అని పేర్కొంటూ ప్రవేశ పెట్టబడిన తీర్మానాన్ని అమెరికా, ఇజ్రాయిల్‌లు తీవ్రంగా వ్యతిరేకించినప్పటికి, ఐ. రా. స. జనరల్ అసెంబ్లీ ఆమోదించింది.

తీర్మానానికి అనుకూలంగా 72 వోట్లు, వ్యతిరేకంగా 32 ఓట్లు రాగా, 32 మంది సమావేశం నుండి గైరుహాజరయారు.

తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ ఓటు చేసిన అమెరికా రాయబారి డేనియల్ మొనిహాన్ ప్రసంగిస్తూ ఒక పెద్ద దుష్టశక్తి ప్రపంచం మీదికి కిడిపిలెట్టారనీ, యూదుజాతి వ్యతిరేకతకు అంతర్జాతీయ ఆమోదం కలగచేసినట్లు కనబడుతోందని అన్నారు.

అరబ్బుదేశాల కమ్యూనిస్టుదేశాల, అత్యధిక సంఖ్యాక తృతీయ ప్రపంచ దేశాలతో కలిసి తీర్మానాన్ని బలపరచారు ఆ తీర్మాన సంబంధిత హర్షం తెలుపుతూ కరతాళధ్వనులు చేశారు.

తీర్మానానికి వ్యతిరేకంగా వోటు చేసిన వారిలో అమెరికా, ఇజ్రాయిల్, యూరప్ ఉమ్మడి మార్కెట్టులోని తొమ్మిది సభ్య దేశాలు, అస్ట్రేలియా, కెనడా వున్నాయి.

పాలస్తీనాపై అంతరముందు జరిగిన జనరల్ అసెంబ్లీ ఆమోదించిన రెండు తీర్మానాల పట్ల ఇజ్రాయిల్ ప్రతికిడి ఉద్రిక్తంగా వున్నాడు.

తీర్మానాన్ని బలపరచిన దేశాలప్రతినిధులు తీర్మానం యూదు మత తత్వానికి వ్యతిరేకం తప్ప యూదుజాతికి వ్యతిరేకం కాదనీ, పాలస్తీనాలో యూదు జాతికి స్వతంత్ర దేశం ఏర్పాటు చేయవలసిందిగా ఉద్యమాన్ని నిర్వహించినప్పటినుండి అది ప్రత్యేక జాత్యహంకార విధానంగా అయా

(మిగతా 4 వ పేజీలో)

స్వతంత్ర అంగోలా అధ్యక్షుడిగా ప్రజానేత అగస్తినోనెటో

అమెరికా కడుపు మంట : లువాండాపై దాడికి పోటీసంస్థల పథకాలు

లువాండా, నవంబర్ 11

స్వతంత్ర అంగోలా వ్రథమతమ అధ్యక్షుడుగా పాపులర్ మూవ్‌మెంట్ నాయకుడు అగస్తినోనెటో ఎన్నికయినట్లు గత అర్ధరాత్రి ప్రకటించారు.

దీనితో దేశంలోని అత్యంత బలీయమైన గ్రామిక ప్రజల విముక్తి సంస్థ పాపులర్ మూవ్‌మెంట్ (ఎం. పి. ఎల్. ఎ) వాలస కిందకి ఈ తరుణ దేశం వచ్చింది.

మొత్తం 16 రాష్ట్రాలలో 12 రాష్ట్రాలను కంబోడియాచేసిన ఈ సంస్థ అధ్యక్షుడ్ని పెద్ద ఎత్తున స్వాతంత్ర్య దినోత్సవాలు జరగనున్నాయి. ఉత్సవాలలో పాల్గొనేందుకు పోర్చుగల్ కమ్యూనిస్టు పార్టీ, రివల్యూషనరీ యునైటెడ్ ఫ్రంట్ ప్రతినిధులు రానున్నారు పోర్చుగల్‌లోని తీవ్ర పరిస్థితివల్ల లువాండా రాలేకపోతున్నానని పోర్చుగల్ కమ్యూనిస్టు నాయకులు సందేశం పంపారు. "ఈ చారిత్రాత్మక దినాన నా గుండె అంగోలా ప్రజలతోనే ఉంది" కానీ విప్లవ మండలి సభ్యుడిని కనుక. ఉత్సవాలకు రాలేకపోతున్నాను అని పోర్చుగీస్ మాజీ హైకమిషనర్ ఒక సందేశంలో అగస్తినోనెటోకు తెలిపారు.

స్వాతంత్ర్య దినోత్సవాలలోపాలుగొనిష్కరణ జరిగే స్థలాన్ని పాపులర్‌మూవ్‌మెంట్ వెల్లడించలేదు. పోటీ సంస్థలదాడిని నివారించేందుకు ఈ జాగ్రత్తలు తీసుకున్నారు.



పోటీ ప్రభుత్వం ?

పాపులర్‌మూవ్‌మెంట్‌కు వ్యతిరేకంగా పోటీ ప్రభుత్వం పెట్టేందుకు 24 మందితో "ఏప్లవమండల"ని ఏర్పరిచే ఒప్పందంపై పోటీ సంస్థల నేషనల్ ఫ్రంట్, యూనిటా సంతకాలు చేశాయని ఎ ఎఫ్ పి కథనం.

పాపులర్ మూవ్‌మెంట్ అధీనంలోవున్న రాజధాని లువాండా, ఇతర రాష్ట్రాలపై ప్రముఖ దాడికి ఈ రెండు సంస్థలూ సిద్ధమయ్యాయి.

అమెరికా జోక్యం

నేషనల్ ఫ్రంటు 1 కోటి 90

విశాలాంధ్ర

1975 నవంబరు 12 బుధవారం

సహారా ప్రజల ఆకాంక్ష

స్పానిష్ సహారానైపు దాడి నెడలిన మొరాకో సైన్యాలు రాజు హసన్ ఆజ్ఞానుసారం తిరిగి వస్తున్నాయి. ఈ యాత్ర అనుకొన్న దానికంటే అధికంగా ఫలితాలు యిచ్చిందని కూడా హసన్ ప్రకటించారు. ఆ ఫలితాలు ఏ రూపంలో వుంటాయో చూడవలసి వుంది. 3 లక్షల యాభై వేలమంది యాత్రీకులు, వారి వెనుక 2గ వేలమంది సైన్యం స్పానిష్ సహారా ఎడారిలోనికి "శాంతి యాత్ర" ప్రారంభించడంతో ప్రపంచ దృష్టి యీ ప్రాంతంపైపు మళ్ళింది. అక్షరక్ష ప్రపంచం లోనే 'అపూర్వమైన' యీ యాత్రకు కొంత పూర్వరంగం వుంది.

ఆఫ్రికా పశ్చిమ భాగంలో యీ స్పానిష్ సహారా వుంది. మొరాకో, అల్జీరియా, మారిటానియాలకు సరిహద్దు. స్పానిష్ వలసవాదులు 1884లో యీ ప్రాంతాన్ని ఆక్రమించుకున్నారు. 1958 జనవరి 14న యీ ప్రాంతాన్ని స్పెయిన్‌లో ఒక రాష్ట్రంగా ఏర్పాటు చేశారు. సహారాలో అధికంగా ఫాస్ఫేటు నిల్వలు, నూనె నిధులున్నాయి. సంచార జాతులతో కూడిన యీ సహారాలో జాతీయ విముక్తి సంస్థ పోలిసారియో అత్యధిక సంఖ్యాక ప్రజల ఆశయాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నది. అంతర్గత కల్లోలాలు, పోరాటాలతో సతమతమవుతున్న ఫ్రాంకోకు తమ అధీనంలోవున్న సముద్రాంతర ప్రాంతాలలో పాలన కొనసాగించడానికి అతి కష్టం అయింది. అందుకే స్పానిష్ సహారాలో ప్రజాభిప్రాయ సేకరణ జరిపించాలని ప్రతిపాదించాడు.

గత నెలలో సహారా సమస్యను పరిశీలించిన ఐక్య రాజ్య సమితి, దానిని హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానానికి నివేదించింది. అక్కడ ప్రజాభిప్రాయ సేకరణ జరిపించాలని న్యాయస్థానం తీర్పు యిచ్చింది. పైగా మొరాకోకు సహారాపై సార్వభౌమాధికార హక్కులు లేవని తెలిపింది. అయితే మొరాకో, మారిటానియాలు యీ ప్రాంతంపై తమకు హక్కు వుందని ప్రకటించాయి.

ఇదే అదను అనుకొన్న మొరాకో రాజు హసన్ దండు వెడల నడిపాడు. సమస్యను శాంతియుతంగా, చర్చలద్వారా పరిష్కరించుకోవాలని ఐక్య రాజ్య సమితి భద్రతా సంఘం విజ్ఞప్తిని రాజు హసన్ పెడచెవిని పెట్టాడు. మొరాకోలో సామాన్య మానవుని జీవన పరిస్థితులు మరీ అధ్వాన్నంగా తయారయిన మూలంగా ఉత్పన్నమైన సమస్యలను, తీవ్రమౌతున్న ప్రజల అసంతృప్తిని ప్రక్క మార్గాల పట్టించడానికి రాజు హసన్‌కు 'శాంతి యాత్ర' ఒక అవకాశంగా ఉపయోగపడింది.

శాంతి యాత్ర తిరోగమిస్తున్న యీ దశలో రాజు హసన్ అనేక నదంతులను పుట్టిస్తున్నాడు. స్పెయిన్‌ను బుజ్జగిస్తున్నాడు. మొరాకో, మారిటానియాలకు సహారాను అప్పగించాలని సూచనలు చేస్తున్నాడు. పోలిసారియో అభీష్టానుసారం సమస్యను పరిష్కరించాలన్న అల్జీరియాను చక్రబంధంలో వుంచి సహారాను మొరాకోకు దత్తంచేయాలని అమెరికా, ఫ్రాన్సులు స్పెయిన్‌పై వత్తిడి తెస్తున్నట్లు గూడా తెలుస్తున్నది.

సహారా ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను గౌరవించేందుకు చర్యలు తీసుకోవడం ఐ. రా. స. లాంటి ప్రపంచ సంస్థల తక్షణ కర్తవ్యం. కొంత ఉద్రిక్తతలకు, మరికొంత రక్తపాతానికి కారణమైన దండయాత్ర ముగిసినా, కొత్త సమస్యలు ఉద్భవించకుండా సహారాలోని ప్రజలఆశయాలకు రూపం కల్పించడం తక్షణ కర్తవ్యం.

తిరుపతి నుండి 100 ఆర్. టి. సి బస్సులు:- మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలకు

తిరుపతి, నవంబరు 10

ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ తిరుపతినుండి మహారాష్ట్ర కర్నాటక రాష్ట్రాలలోని వివిధ కేంద్రాలకు 100 బస్సులను నడుపనున్నది.

ఇక్కడి బస్టాండులో కొత్తగా నిర్మించిన పైకప్పు హాలును ప్రారంభోత్సవం చేస్తూ ఆర్. టి. సి. ఛైర్మన్ శ్రీ నరసింగరావు పై వివరాలను తెలియజేశారు.

రెడ్డి అధ్యక్షత వహించారు.

స్థానిక లైబరీలో బుక్ బ్యాంక్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవలసిందిగా అయన తెలిపారు.

జిల్లాలో 12 రోజులపాటు పర్యటించి 20 అంశాల కార్యక్రమాన్ని మంత్రి సమీక్షించారు.

తిరుపతిలో దుస్తుల తయారీ సంస్థకు ప్రారంభోత్సవం

మంత్రి దేవానంద్‌రావుచే

తిరుపతి నవంబరు 10

సహకార ప్రాతిపదికపై తిరుపతిలో దుస్తులను తయారుచేసే సంస్థను రాష్ట్ర మంత్రి శ్రీ దేవానంద్‌రావు నిన్న యిక్కడి ప్రారంభోత్సవం చేశారు

ఈ సంస్థ 40 మంది పదవుకున్న నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తుంది దీనికి ప్రభుత్వం వ్యాపార అప్పు ఇండియా ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.

ఈ సందర్భంగా జరిగిన ఉత్సవానికి జిల్లా ఎస్పీ అధ్యక్షుడు శ్రీ రామస్వామి

కాంగ్రెస్ నాయకులతో ఆంటోనీ చర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 10

కేరళ మంత్రివర్గంలో కేరళకాంగ్రెసును చేర్చుకోవడంపైనా రాష్ట్ర కాంగ్రెసులో పదవులను పరిష్కరించడంపై కేంద్ర నాయకులతో చర్చలు నెడిక్కడి ప్రారంభమయ్యాయి

మంత్రివర్గంలో చేరేందుకు కేరళ కాంగ్రెసు విడ్చిన ప్రతిపాదనలపై కె. పి. సి. సి. అధ్యక్షులు శ్రీ ఎ. కె. ఆంటోని కేంద్ర ఇంచార్జి మంత్రి శ్రీ కె. సి. పంత్‌లు చర్చించారు రాష్ట్రకాంగ్రెసులో సమస్యలపైనా కూడ శ్రీ ఆంటోనీతో శ్రీ పంత్ చర్చించారు.

అరబ్ జాతీయ విముక్తి ఉద్యమ ప్రయోజనాలకు హానికలిగించే దిశలో సాదత్ దిగజారుడు ధోరణులు

శ్రీ భూపేష్‌గుప్తా

పోటు చేసుకుని పున్నాయి

అంతేకాదు, ఈ ఒప్పందం పశ్చిమాసియా శాంతికి తీవ్రమైన ప్రతిబంధకాలు కలిగించే మరుతుతో కూడివుంది. పోర్టు సూడాన్ సంభాషణల క్రమంలో జరిపిన బహిరంగ తదనంతర కార్యక్రమం పరిస్థితిని మరింత విషమింపచేసే తీరుతుంది సాదత్ - పోర్టు సంభాషణల్లో మొదట చర్చనీయాంశం ఆక్రమిత అరబ్బు భూభాగాలను ఖాళీ చేయించే సమస్య కాకుండా, కెయిరోకు అమెరికన్ ఆయుధాల ఉధృతి రవాణా సమస్య మొదటి అంశం కావడం గమనార్హం.

సినాయ్ ఒప్పందం పలితంగా, గోలాన్ వ్యూహ స్థానాల్లోనూ సిరియా భూభాగాల్లోనూ, జోర్డాన్‌కు చెందిన పశ్చిమ తీరప్రాంతాల్లోగాని మార్పేమీరాలేదు. అంతేకాదు ఇజ్రాయెలీ విదేశాంగమంత్రి యిగాల్ అలన్ యిటీవల అమెరికాలో పర్యటించిన సందర్భంగా న్యూస్‌వీక్ ప్రతినిధితో యిలా చెప్పాడు: ఎత్తిపు తీరంలో, "సూత్ర ప్రాయంగా. ఇజ్రాయిల్ కీలక పరిహద్దులో మేము మరికొన్ని స్థావరాలు నెలకొల్పవచ్చు." పాలస్తీనా సమస్యకు సంబంధించి సంతరకు అలన్‌బస్, ప్రధాన మంత్రి రాబిన్, తమ పి. ఎల్. ఒ. పాలస్తీనా విమోచనసంస్థనుతప్ప స్థిగుర్తించనని ఎన్నడో స్పష్టం చేశాడు.

ఇజ్రాయిల్ ప్రయోజనాలకు సంసిద్ధం చేసి వుంచిన తుంట

ఐరాస భద్రతా సమితి 242 వ తీర్మానాన్ని చేసి 8 సంవత్సరాలు గడిచిపోయినందుకో ఎట్టి సందేహం లేదు. ఆ తీర్మానాన్ని సక్రమంగా అమలుపరిచి తన దురాక్రమణలోని ప్రాంతాలను వదులుకోవడానికి మాత్రం ఇజ్రాయిల్‌కు సుతరామూ యిష్టం లేదు, అమెరికా రాజకీయ ఆర్థిక, సైనిక మూతుర పథకాల్లో ఈజిప్టును ఇరికించడానికి సినాయ్ ఒప్పందంపై సంతకాలు చేయించారు,

ఈ ఒప్పందాన్ని ఇజ్రాయిల్ ప్రయోజనాలకనుగుణంగా సంసిద్ధం చేసి వుంచిన ఒక తుంటగా ప్రజలు ఎత్తిక ఎకనామిస్టు అభివర్ణించింది.

ఈ ఒప్పందం క్రింద ఈజిప్టుకు 6500 లక్షల డాలర్లు అర్థిక సహాయం హామీ లభించడం గమనార్హం. చేసుకున్నదల్ల వ్యాపారంలాగా అమెరికా బహుశా జాతి వ్యాప్తంగా ఈజిప్టు ఇప్పటికే ఈజిప్టురంగంలో యింతో (ఈ విషయం అమెరికా కాంగ్రెసు ముందు కూడా వెల్లడించింది) సినాయ్ ఒప్పందం మాటున వున్న దాని మూతుర తుంటలు మరింత బహిర్గత మౌతున్నాయి

1948 నుండే ఇజ్రాయిల్ యుద్ధయంత్రాంగాన్ని విస్తరించుకునేందుకు తమ ప్రోత్సాహ, ప్రోద్బలాలతో అరబ్బులపై దురాక్రమణయుద్ధాలనుసాగించేందుకు అమెరికా 66 వేల లక్షల డాలర్లు సహాయాన్ని ఇజ్రాయిల్‌కు గుమ్మరించిందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి

1974 నుండి సంబంధించి మాత్రమే చూచినట్లయితే విదేశాలలోని పైకి సామాగ్రిని తెప్పించుకోవడానికి ఇజ్రాయిల్ 20 వేల లక్షల డాలర్లను తగులబెట్టింది ఈ దోరణిలో పర్షింగ్ మిసైలితో కూడుకున్న అత్యంత అధునాతన ఎక్రస్పంది అయిదాలతో దురాక్రమణదారుని సాయిదికరణ చేయడమంటే బహ్యరాజ్యాసమితీర్మానాలను అమలుచేసే మార్గంలో ఎయినింపడానికి సాధ్యమయ్యే పని అవుతుందంటూ మరి. సాధ్యమయ్యేదని అనుకోవడం వట్టిభ్రమ తప్ప మరేమీకాదు

కొత్త వినాశకర పంథా

నాడకీ వినాశకరమైన కొత్త పంథాను చేబట్టినందువల్ల అరబ్బుల ఆగ్రహానికి గురియై వుండినట్లయితే, అయిన సోవియటిపై దాడి చేయడానికి బదులు వారితో తన సత్సంబంధాలను పునర్నిర్మించుకునేందుకు ప్రయత్నించాలి. మాజీ అధ్యక్షుడు నాజర్ స్వ వ్యక్తిగతంగా సెప్టెంబర్ 28న కైరోలో జరిగిన ఈజిప్టు పార్లమెంటు పాలక అరబ్ సోషలిస్టు యూనియన్‌ల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ అన్వర్ సాదత్, ఒక అరబ్ దేశంపై మరొక అరబ్బు దేశాన్ని పురికొలిపడానికి ప్రయత్నిస్తున్నట్టు సోవియట్‌పై ఇంకా దాడి చేస్తూ నెపుతున్నాడు. అది కొత్తదేమీకాదు అమెరికా ఖండన చేస్తున్న చిందరిచిమిసిన అభాండమే అది.

సోవియట్ వ్యతిరేక దుమారాన్ని లేపుతూ సాదత్ 1972 వేసంకటి పుటనలను గుర్తు చేసుకుని తాను సోవియట్ యూనియన్ కుట్రలను "వెళ్ళగొట్టడం" పై ప్రగల్భాలు కొట్టుకున్నాడు. అంతేనా? ఆయన నోరు ఇంకా ఏమంటున్నారో చూడండి; సోవియట్ యూనియన్ నా వెన్నంటే వుంది. అమెరికన్లను. ఇజ్రాయిల్‌లను చూచి నేనెలా భయపడ్డానో అలాగే అరబ్బులు నాకుభయమేనేమి."

సోవియట్ యూనియన్‌పైన, సోవియట్ సైనిక, ఆర్థిక సహాయంపైన నమ్మకాని ఆరోపణావరంపరలనుఆయన గుప్పించేశాడు. అసలు వాస్తవాలకు యిని పూర్తి విన్నంగా వున్నాయని ఎవరికి తెలియవు!

ఈజిప్టు తన ఆర్థిక రక్షణ పాటవాన్ని నిర్మించుకున్నది 1973 నుండి సోవియట్ నుండి ఆ దిన ఆర్థిక, సైనిక సహాయంతో కాదా మరి? ఈజిప్టులో అల్వాన్‌డామ్‌తో కలుపుకుని 48 పారిశ్రామిక, తదితర కీలక ప్రాజెక్టులు అక్కడ నిర్మించ బడ్డాయంటే అది సోవియట్ సహాయంతో దాదాపు పదిసంవత్సరాల అనంతరం అల్వాన్ డామ్ నిర్మాణం పూర్తయింది కాగా సోవియట్ సహాయం లేకుండా ఆ పని పూర్తి అయ్యేదా? ఈ ముఖ్య ఒప్పందం క్రింద ఈజిప్టు సోవియట్ సహాయంతో నిర్మించిన ఆర్థిక సహాయానికి పొగిన మొత్తం 1974 నాటికి 9.3 లక్షలకు పెరిగిపోయింది.

భారతదేశంలో మనుషులలాగే రిక్షాలను రద్దు చెయ్యాలని 1948 లో జరిగిన అఖిల భారత కార్మిక మంత్రుల 12 వ సమావేశం సిఫార్సు చేసింది.

ఆరోగ్యమంత్రిత్వశాఖ రవాణా విభాగం యీ సమస్యను పరిశీలించి, సైకిల్ రిక్షాలను మోటార్లు అమర్చి ఎద్దతిని పరిశీలించాలని ఆరోగ్యశాఖ కేంద్ర కౌన్సిల్ కార్యవర్గం 1971 లో నిర్ణయించింది.

1974 చివరి కలకత్తాలోని రిజిస్ట్రేషన్ ఆఫీసులో తమ పేర్లనమోదులను రిజిస్టరు చేయించి ఆ కంపెనీలు అభివృద్ధి అర్హులు భరించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరాయి మోటార్లు అమర్చిన సైకిల్‌రిక్షాల ఉత్పత్తికి పీలుగా తమ ఫ్యాక్టరీల విస్తరణకు కేంద్ర సహాయం లభించనదని అభిప్రాయంతో కొన్ని కంపెనీలు ఆ సమస్యను పిడివి పెట్టాయి.

ప్రారంభంలో సైకిల్ రిక్షాస్థానంలో 3 చక్రాల ఆటో రిక్షాలను ప్రవేశ పెట్టాలని అభిప్రాయపడినా. తగినన్ని వనరులు లేనందువల్ల ఆ అభిప్రాయం ఆచరణ యోగ్యం కాదని భావించారు. భారత దేశంలో వున్న 15లక్షల రిక్షాలను యాంత్రీకరించవలసివుంది

రాష్ట్రప్రభుత్వాలు 1956 1961 నుండి తరాల మధ్య చట్టాలు చేసినప్పటికీ, దేశంలోని రిక్షాల సంఖ్య 1956 లో 4 లక్షలు మాత్రమేవున్న రిక్షాలసంఖ్య 1970 71 నాటికి 9.3 లక్షలకు పెరిగిపోయింది

భారతదేశంలో మనుషులలాగే రిక్షాలను రద్దు చెయ్యాలని 1948 లో జరిగిన అఖిల భారత కార్మిక మంత్రుల 12 వ సమావేశం సిఫార్సు చేసింది.

ఆరోగ్యమంత్రిత్వశాఖ రవాణా విభాగం యీ సమస్యను పరిశీలించి, సైకిల్‌రిక్షాలను మోటార్లు అమర్చి ఎద్దతిని పరిశీలించాలని ఆరోగ్యశాఖ కేంద్ర కౌన్సిల్ కార్యవర్గం 1971 లో నిర్ణయించింది.

1974 చివరి కలకత్తాలోని రిజిస్ట్రేషన్ ఆఫీసులో తమ పేర్లనమోదులను రిజిస్టరు చేయించి ఆ కంపెనీలు అభివృద్ధి అర్హులు భరించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరాయి మోటార్లు అమర్చిన సైకిల్‌రిక్షాల ఉత్పత్తికి పీలుగా తమ ఫ్యాక్టరీల విస్తరణకు కేంద్ర సహాయం లభించనదని అభిప్రాయంతో కొన్ని కంపెనీలు ఆ సమస్యను పిడివి పెట్టాయి.

సోవియట్ యూనియన్‌పైన, సోవియట్ సైనిక, ఆర్థిక సహాయంపైన నమ్మకాని ఆరోపణావరంపరలనుఆయన గుప్పించేశాడు. అసలు వాస్తవాలకు యిని పూర్తి విన్నంగా వున్నాయని ఎవరికి తెలియవు!

ఈజిప్టు తన ఆర్థిక రక్షణ పాటవాన్ని నిర్మించుకున్నది 1973 నుండి సోవియట్ నుండి ఆ దిన ఆర్థిక, సైనిక సహాయంతో కాదా మరి? ఈజిప్టులో అల్వాన్‌డామ్‌తో కలుపుకుని 48 పారిశ్రామిక, తదితర కీలక ప్రాజెక్టులు అక్కడ నిర్మించ బడ్డాయంటే అది సోవియట్ సహాయంతో దాదాపు పదిసంవత్సరాల అనంతరం అల్వాన్ డామ్ నిర్మాణం పూర్తయింది కాగా సోవియట్ సహాయం లేకుండా ఆ పని పూర్తి అయ్యేదా? ఈ ముఖ్య ఒప్పందం క్రింద ఈజిప్టు సోవియట్ సహాయంతో నిర్మించిన ఆర్థిక సహాయానికి పొగిన మొత్తం 1974 నాటికి 9.3 లక్షలకు పెరిగిపోయింది.

భారతదేశంలో మనుషులలాగే రిక్షాలను రద్దు చెయ్యాలని 1948 లో జరిగిన అఖిల భారత కార్మిక మంత్రుల 12 వ సమావేశం సిఫార్సు చేసింది.

ఆరోగ్యమంత్రిత్వశాఖ రవాణా విభాగం యీ సమస్యను పరిశీలించి, సైకిల్‌రిక్షాలను మోటార్లు అమర్చి ఎద్దతిని పరిశీలించాలని ఆరోగ్యశాఖ కేంద్ర కౌన్సిల్ కార్యవర్గం 1971 లో నిర్ణయించింది.

1974 చివరి కలకత్తాలోని రిజిస్ట్రేషన్ ఆఫీసులో తమ పేర్లనమోదులను రిజిస్టరు చేయించి ఆ కంపెనీలు అభివృద్ధి అర్హులు భరించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరాయి మోటార్లు అమర్చిన సైకిల్‌రిక్షాల ఉత్పత్తికి పీలుగా తమ ఫ్యాక్టరీల విస్తరణకు కేంద్ర సహాయం లభించనదని అభిప్రాయంతో కొన్ని కంపెనీలు ఆ సమస్యను పిడివి పెట్టాయి.

నటరాజ విగ్రహంపై ఒప్పందం

మద్రాసు నవంబరు 10

కొద్ది సంవత్సరాల క్రితం భారతదేశం నుండి ఎత్తుకు పోబడిన శివపురం నటరాజ విగ్రహం 10 సంవత్సరాల తర్వాత దేశానికి తిరిగి అప్పగించడం జరగనుంది.

ప్రసంగ ప్రశ్యాతిగాంచిన యీ విగ్రహం విలువ 10 లక్షల డాలర్లు

ఈ మేరకు, అమెరికా నార్మన్ సైమన్ ఫౌండేషన్ అమెరికాలోని భారత రాయబారి మధ్య ఒక ఒప్పందం కుదిరింది.

అమెరికాలో జరిగిన సభలో రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ యు. అర్. నెడుంచెజియన్ నేడు పై విషయం తెలిపారు.

ఈ విగ్రహాన్ని తిరిగి యిచ్చే ముందుగా నవంబరులో అనేక మ్యూజియంలో ప్రదర్శించాలని ఫౌండేషన్ భావించిందని అయన తెలిపారు.

ఆ విగ్రహం సహజంగా తమిళనాడుకు తిరిగి యివ్వాలని ఢిల్లీలో దాన్ని వుంచడానికి వీలైన ప్రయత్నం జరిగినట్లయితే దాన్ని తిరిగి పొందడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని అయన తెలిపారు

అగ్ని ప్రమాదంపై సి.ఐ.టి. నివేదిక

మద్రాసు, నవంబరు 0

జీవిత భీమా సంస్థకు చెందిన 14 అంతస్థుల భవనంలో జరిగిన అగ్ని ప్రమాదానికి సంబంధించిన సి ఐ టి. నివేదిక ప్రభుత్వానికి అందచేయబడింది

ఈ విషయాన్ని నేడు శాసన సభలో ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి తెలియచేస్తూ ఈ నివేదికను సి బి ఐ అభిప్రాయానికి పంపడం జరిగిందని తెల్పారు.

ఈ సంవత్సరం జూలై 11 వ తేదీన దేవితేటా సంస్థ భవనంలో అగ్ని ప్రమాదం సంభవించిన విషయం పాఠకులకు విదితమే.

ఇద్దరు ఉగ్రవాదుల అరెస్టు

హైదరాబాదు నవంబరు 10

శ్రీ కాశుకుంటిల్లు బహదూర్‌పల్లి తోపులో గత గురువారం రాత్రి పోలీసులు దాడిచేసి ఇద్దరు ఉగ్రవాదులను అరెస్టు చేశారు

ఆర్థిక కార్యక్రమం అమలుకు కాంగ్రెస్, కమ్యూనిస్టుల ఐక్య కృషి

చింతలపూడి సభలో శ్రీయుతులు పంకా, సుందరయ్య, కోంగ్రు ఉద్ఘాటన; ఎర్రజెండాలతో పేదల ప్రదర్శన

చింతలపూడి, నవంబర్ 10

ప్రధాని యూతన ఆర్థిక కార్యక్రమాన్ని అమలు జరపుటలోనికి కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ, యితర ప్రజాతంత్రవాదులూ సమైక్య కృషి చేయాలని చింతలపూడి సభలో మంత్రులు శ్రీ వెంకటకృష్ణారావు అధ్యక్షత సభ ప్రతిపక్ష ఉప నాయకులు శ్రీ పంకా సత్యనారాయణ శాసన మండలి సభ్యులు శ్రీ కోంగ్రు సుబ్బారావు ఉద్ఘాటించారు.

ఈ బహిరంగ సభ సందర్భంగా 1500 మంది హరిజన, గిరిజన కోయ, యితర ప్రజానీకం ఎర్రజెండాలతో ప్రదర్శన జరిపారు.

ఈ నెల 4 వ తేదీన యీ కార్యక్రమం జరిగింది

ప్రదర్శనకు జిల్లా రైతు సంఘ నాయకులు శ్రీ కాటమూడి సత్యనారాయణరెడ్డి, తాలూకా కమ్యూనిస్టునాయకులు శ్రీ కంచర్ల కాశీవిశ్వనాథరావు శ్రీ కొనకళ్ళ రామారావు శ్రీ గద్దే అచ్చయ్యలు. తాలూకా వ్యవసాయ కార్మిక నాయకులు శ్రీ మాదాసు శివగిరిరావు శ్రీ శంకర సుభాష్ యువజన నాయకులు శ్రీ మాధవరెడ్డి. వనంగరావు సోమరాజు సూర్యనమోహన్, నాయకత్వం వహించారు

ప్రదర్శన శ్రీ గోపాలకృష్ణా టాకీసు నుండి వేలాది మంది కమ్యూనిస్టులు, కొమ్మాలపాడు రిగ, మెయిన్ బజారు మీదుగా దాదా దేవాలయం అడివులు చేరుకుంది ప్రదర్శనకు అధ్యక్షత వహించారు సూర్యనమోహన్ ఎర్రజెండా ఎగిరేలోగా 14 గ్రామాల నుండి కోయలు, స్త్రీలు, పురుషులు పంటి బిడ్డలు నెత్తుకొని కాలి నడకన వచ్చారు.

బి.డి.వో. ఆఫీసువద్ద సమితి అధ్యక్షులు శ్రీ మంచాల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీయుతులు పంకా సత్యనారాయణ మాట్లాడుతూ 20 సూత్రాల ఆర్థిక పథకం అమలుకు సమైక్య కృషి చేయాలంటూ యీ తాలూకాలోని గిరిజనులకు భూహక్కులు చేస్తున్న అన్యాయాన్ని రూపుమాపి, భూములు, యిళ్ళ స్థలాల విషయంలో వారికి న్యాయం చేయాలన్నారు.

శ్రీ కోంగ్రు సుబ్బారావు మాట్లాడుతూ యీ యూతన ఆర్థిక కార్యక్రమాన్ని వ్యతిరేకించే వారెవరో గమనించి, రాజకీయ విభేదాలు లేకుండా ప్రజలకు కనిపిస్తే అవసరాలు కలిగించేందుకు అందరూ ముందుకు రావాలన్నారు.

శ్రీ మండలి వెంకటకృష్ణారావు మాట్లాడుతూ పెట్టుబడిదారీ వ్యతిరేకంగా, ప్రజలకు సౌకర్యాలు కలిగించేందుకే యీ 20 అంశాల పథకం వచ్చిందని దాని అమలుకు అందరూ కృషి చేయాలని అన్నారు

ఇంకా సభలో జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ శ్రీ తాడేపల్లి మునయ్య, కాంగ్రెసు నాయకులు శ్రీ గద్దె నరసింహమూర్తి తాలూకా ఇన్స్పెక్టర్ అధ్యక్షులు శ్రీ ముత్తంగి రామకృష్ణారెడ్డి. శ్రీ కాటమూడి సత్యనారాయణ రెడ్డి జిల్లా కలెక్టరు శ్రీ మహదేవస్వామి రెడ్డి ప్రసంగించారు.

ప్రదర్శనకు ముందు గోపాల కృష్ణా టాకీసులో జరిగిన సమావేశంలో జిల్లా రైతు సంఘ నాయకులు శ్రీ కాటమూడి సత్యనారాయణరెడ్డి మాట్లాడారు.

పంగిడిగూడెంలో

ఏలూరు తాలూకా పంగిడి గూడెంలో ఈ నెల 1 న 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని జరుపుతూ స్వాతంత్ర్య పరిరక్షణ యోధులు శ్రీ సుంకర చంద్రమౌళీశ్వరరావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.

సభలో జీమోలోజు సమితి అధ్యక్షులు శ్రీ పటి బంగారయ్య, రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి, శాసన మండలి సభ్యులు శ్రీ కోంగ్రు సుబ్బారావు, జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ కొమర్రి రామచంద్రరావు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ పూసర్తి విజయరావు పట్టణ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ మేడిశెట్టి అప్పలస్వామి జాతీయ కార్మిక యూనియన్ కార్యదర్శి శ్రీ అడిమిల్లి సత్యనారాయణ దేశంలో వచ్చిన నాటకీయ పరిణామాలు అత్యవసర పరిస్థితి: 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలు జరపాలని కోరుతూ ప్రదర్శన జరిగింది.

సైకిల్ రిక్షాలకు మోటారు ఇంజన్లు

ఉత్పత్తికి కొన్ని కంపెనీల అంగీకారం

న్యూఢిల్లీ, నవంబరు 01

సైకిల్ రిక్షాకు మోటార్లు అమర్చేందుకు వీలుగా చిన్న సైజు టు - స్ట్రోక్ పెట్రోలు యింజన్లను ఉత్పత్తి చెయ్యడానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ కొన్ని పారిశ్రామిక కంపెనీలను అంగీకరింపచేసింది

విదేశీ మారకం ఖర్చు లేకుండా దేశంలో ఇంజన్ల ఉత్పత్తికి సమానాలకు తుదిరూపం యివ్వబడుతుంది

రాష్ట్రప్రభుత్వాలు 1956 1961 నుండి తరాల మధ్య చట్టాలు చేసినప్పటికీ, దేశంలోని రిక్షాల సంఖ్య 1956 లో 4 లక్షలు మాత్రమేవున్న రిక్షాలసంఖ్య 1970 71 నాటికి 9.3 లక్షలకు పెరిగిపోయింది

భారతదేశంలో మనుషులలాగే రిక్షాలను రద్దు చెయ్యాలని 1948 లో జరిగిన అఖిల భారత కార్మిక మంత్రుల 12 వ సమావేశం సిఫార్సు చేసింది.

ఆరోగ్యమంత్రిత్వశాఖ రవాణా విభాగం యీ సమస్యను పరిశీలించి, సైకిల్‌రిక్షాలను మోటార్లు అమర్చి ఎద్దతిని పరిశీలించాలని ఆరోగ్యశాఖ కేంద్ర కౌన్సిల్ కార్యవర్గం 1971 లో నిర్ణయించింది.

1974 చివరి కలకత్తాలోని రిజిస్ట్రేషన్ ఆఫీసులో తమ పేర్లనమోదులను రిజిస్టరు చేయించి ఆ కంపెనీలు అభివృద్ధి అర్హులు భరించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరాయి మోటార్లు అమర్చిన సైకిల్‌రిక్షాల ఉత్పత్తికి పీలుగా తమ ఫ్యాక్టరీల విస్తరణకు కేంద్ర సహాయం లభించనదని అభిప్రాయంతో కొన్ని కంపెనీలు ఆ సమస్యను పిడివి పెట్టాయి.

తపాలా

పండిత శిక్షణ పరీక్షా ఫలితములు జాప్యం

అమ్మా,

తెలుగు పండిత శిక్షణ పరీక్షలు జరిగి ఇప్పటికి దాదాపు 90 రోజులకు పైగా కాలము గడుచుచున్నది అయినను యిప్పటి వరకు పరీక్ష ఫలితము ప్రకటింపలేదు ఆంధ్ర సారస్వత పరిషత్ వారు విశారద, డి. ఓ. యల్. విజయ పత్రములలో తప్పులున్నవని చేసినారని అని అరుమారై తిరిగి పంపుటకు లైన్లందులకు పోస్టువారు వాటిని పరీక్షించుచున్నారని ఫలితములు రాలేదని విద్యార్థులనుండి విని కిడి ఈ మధ్య నిజామాబాద్, కరీంనగర్ జిల్లాపరిషత్‌వారు ఉద్యోగులకై దరఖాస్తులు పెట్టుకోవలెనని, శిక్షణనొక్క డిప్లోమా ఫలితము తప్పనిసరిగా చూపించగలరని అడిగినారు ఫలితములు రానందున ఉద్యోగములకు వెళ్ళుటకు విద్యార్థులు అందోళన చెందుచున్నారు కావున లోక్టు అప్ నిమిత్తం విద్యార్థికొరకు ఈ విషయమును గ్రహించి ఎండిన శిక్షణ పరీక్ష ఫలితములను తొందరలో ప్రకటించగలరని మనవి చేయుచున్నాను.

ఇట్లు

మునుగోటి యాదయ్య

ప్రాథమికోన్నత పాఠశాల కన్వీనర్

ఆంధ్ర ప్రాథమిక పాఠశాల

నల్లకుంట,

హైదరాబాద్-44

తన్నీరువారిపాలెం యాదాది సంఘీయుల దుస్థితి

మహాశయా,

మూడు 30 సంవత్సరముల నుండి ఎకానంతల్లు, ఎనిగల్లు తాలూకా ఇనుగల్లు శివారు తన్నీరువారిపాలెంలో 40 కుటుంబాలు యాదవులు నివసిస్తున్నారు. వీరందరు పేదవారై ఎంతో కష్టంగా జీవనకడిపి వున్నారు. వీరిలో 28 కుటుంబాలకు మాత్రం నివాసమునకు ఇండ్లస్థలము 5 సెంటు చొప్పున మరియు 89 సెంట్లుదొడ్డును మెట్టపంటపొలం ఎక్కొక్క కుటుంబమునకు మంజూరు చేసి. ప్రభుత్వము వారు ఎంద పొలమునకు చెందు రసీదులు మాత్రము మనకు 5 వంతత్సరముల క్రితము యిచ్చివున్నారు. కాని శాశ్వత పట్టాలు యింతవరకు జారీచేయలేదు. వీరందరు కొద్దిపాటి వూరిగుడిసెలు నిర్మించుకొనివున్నారు.

మిగతా 28 కుటుంబాలవారు ఇండ్లస్థలములు లేక పండించుకొనుటకు పంట పొలములు లేక, కూలినాలి చేసికొన్నను తగిన ఆదాయము లేక, అకలి బాధతో దుర్భర దారిద్ర్యము, దుఃఖమయ జీవితాలు గడుపుతూ వున్నారు

తన్నీరువారిపాలెం చుట్టుపట్లనున్న దేవకల్లి అగ్రహారం ఎదుబాటు, ఇనగల్లు, పరిటాలవారి పాలెము మున్నగు గ్రామాలకు ఎచ్చటా సౌకర్యములు లేవు, వైద్యశాలలు లేవు ఎకువుల అనుష్ఠానులు లేవు రోడ్ల సౌకర్యములు లేవు ఈ వసతులు లేని కారణంగా యీ గ్రామములోని ఎవరిలోనో పాటు యాదవ సంఘీయులకు పై బాధ్యతలు తప్పుటలేదు

కావున యీ పేర్కొనబడిన ప్రాంతమును ప్రభుత్వమువారు సమయము ఏర్పరిచి యీ యాదవ సంఘీయుల దుస్థితి విచారించి 50 కుటుంబాలకు నివాసస్థలములు కాలనీ నిర్మాణము చేయించి. మిగతా 28 కుటుంబాలకు ఎంద పొలములు మంజూరు చేయించి అందరికీ శాశ్వత పట్టాలు జారీ చేయించి మరియు యీ ప్రాంతములోని గ్రామములకు ప్రసూతి కేంద్రాలు ఎకువులకు వైద్యశాలలు హైదారి సౌకర్యములు, మంచినీటి వసతులు త్వరలో కలుగజేసి, వెనుకబడిన యీ ప్రాంతమునకు సామా

ఇటీవల సిద్ధిపేటలో జరిగిన మెదక్ జిల్లా పార్టీని వ్యతిరేక మహాసభలో ప్రసంగిస్తున్న శ్రీ వి. శ్రీకృష్ణ వేదికపై కేంద్ర మంత్రి శ్రీ జగజీవన్‌రామ్, రాష్ట్ర మంత్రులు శ్రీ నరసారెడ్డి, శ్రీ రాజమల్లు

విప్లవ ప్రతీఘాత స్థావరంగా బంగ్లాదేశ్

సి.ఐ.ఎ. కుట్రలపై ఎ.ఐ.టి.యు.సి. హెచ్చరిక

(విశాలాంధ్ర విలేకరి)

న్యూఢిల్లీ, నవంబరు 10

దక్షిణాసియాలో తమ విప్లవ ప్రతీఘాత కార్యకలాపాలకు స్థావరంగా బంగ్లాదేశ్‌ను మార్చేందుకు అక్కడి ప్రజాతంత్ర శక్తులన్నీటిని మట్టుపెట్టేందుకు సి ఐ ఎ ఎంటి సామ్రాజ్యవాద ఏజన్సీలు కుట్రలు పాచిస్తున్నవని ఎ ఐ. టి యు.సి జనరల్ కౌన్సిల్ హెచ్చరించింది.

ప్రస్తుతం యిక్కడ సమావేశమవుతున్న కౌన్సిల్ బంగ్లాదేశ్‌పై కన్న ఒక తీర్మానం విడుదల చేసింది.

బంగ్లాదేశ్‌లో విషాదకర పరిణామాలను సి ఐ ఎ వంటి సామ్రాజ్యవాద ఏజెన్సీలు జరిపించాయని విరిపించింది

సకాలంలో గుణపాఠాలు

బంగ్లా ఘటనల నుండి భారత ప్రజలు సకాలంలో గుణపాఠాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. ప్రతిచోటా ప్రజాతంత్ర ప్రవృత్తులను అస్థిరీకరించాలని చూస్తున్న పాసిస్టు అభివృద్ధి పోరక రీకటికి కుట్రలపట భారత ప్రజల అప్రమత్తతను రెట్టింపాలని కోరింది

ఈ సంక్షోభ సమయంలోనున్న బంగ్లా ప్రజలకు అ న్యాయం సోదర సంఘీభావాన్ని వ్యక్తంచేసింది అక్కడ దేశభక్తియుత శక్తులు తిరిగి పుంజుకుని, బ గ్లదేశ్‌ను ఏకత్వంతో పోరాడి మరింపచేయడానికి అవకాశాలను పునస్థాపించ గలరని విశ్వాసం వెలిబుచ్చింది.

అగస్టు 15 నవంబరు 2 హత్యాకాండ జరిపి ఒలిపోయిన నాయకులకు కుటుంబాలకు సంఘీభావం తెలిపిన, దేశభక్తియుత నాయకత్వాన్ని కోల్పోయిన బంగ్లా ప్రజలందరికీ హృదయ పూర్వక సానుభూతి తెలిపింది

మహబూబాబ్ అదం నిరసన

అదేవిధంగా కాంతిసంఘీభావ జాతీయ సమితి సభ్యులు శ్రీ మహబూబ్ అదం విజయవాడలో నేడొక ప్రకటనలో ఇలా అన్నారు:

"ముస్లిం ప్రపంచం ఇటీవల నృషించిన మహత్తర దేశభక్తులను, ప్రగతిశీల రాజకీయ పోరాటములకు నిర్మాణాత్మకంగా స్పందించి ప్రగతిశీల శక్తులన్ని ఏ నాయకుణ్ణయినా, ఏ ఉద్యమాన్నయినా, ఏ ప్రభుత్వాన్నైనాసరే మొగ్గలోనే తుంచివేసేందుకు సి. ఐ. ఎ. దాని ఏజెంట్లు బలాన్ని పన్నారు. బంగ్లాదేశ్‌లోని వీరుల హత్యాకాండలో అర్థమిదే.

స్వేచ్ఛ అంటే ఏమి కావాలి? అంటే ఆలోచించడం (రాయడం) వ్యవసాయిక పరిశోధనా సంస్థ ప్రధాన శాస్త్రవేత్త ఎ. వి. కృష్ణారావు ఇటీవల సర్దార్ పటేల్ నాయకత్వంలో ఇతర ప్రదేశాలలో పర్యటించి వచ్చారు.

అమెరికా ప్రతినిధులతో కలసి పనిచేయడం ఆనందదాయకమైనదని ఆయన అన్నారు. ఈ పర్యటనలో తెలిసిన అంశాలు, అనుభవాలు ఈ ప్రాంతంలో పనిచేయడానికి ఉపయోగపడతాయని ఆయన అన్నారు.

ఇరిగేషన్ ప్రాజెక్టుల అధ్యయనం

న్యూఢిల్లి నవంబరు 10

దేశంలోని మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పని తీరునాన్ని అధ్యయనంచేసి, అందులో నీటినుండి గరిష్ట ప్రయోజనాలను పొందే మార్గాలు సూచించేందుకు కేంద్ర బృందాన్ని ఏర్పాటు చేయటం జరిగింది.

గత ఆగస్టులో జరిగిన రాష్ట్రాల ఇరిగేషన్ శాఖ మంత్రుల సమావేశం సూచనల తర్వాత ఇప్పుడు యీ కమిటీ ఏర్పాటు చేశారు. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల క్రింద కమాండ్ ఏరియాలలో జలాల సద్వినియోగాన్ని అధ్యయనం చేయాలని పురోగతిని, అవసరాలను తరచు సమీక్షించవలసిన మంత్రుల సమావేశం సూచించింది.

కేంద్రం ఏర్పాటు చేసిన అధ్యయన బృందంలో ఇరిగేషన్, ప్రణాళికలకు చెందిన నిపుణులు, అధికారులు వుంటారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వహణకార్యక్రమాలను రూపొందించటంలో కూడా ఈ అధ్యయన బృందాలు రాష్ట్రాలకు సలహా లిస్తాయి.

ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా గణనీయమైన రీతిలో నీటి వనరులను దేశ నాదింపజేసేందుకు వ్యవసాయంలో నీటి వినియోగం సాంకేతిక పరంగా జరగడంలేదు.

రిజర్వాయర్లలో నిల్వచేసిన నీటిలో ఎక్కువభాగం సక్రమమైన కాల్వలు మొదలైన సౌకర్యాలు లేనందువల్ల వృథా అవుతున్నాయి.

నీటి వినియోగంలో పొదుపును సాధించి పెంచుకునేందుకు నీటి కాల్వల పద్ధతిని ఆధునీకరణ జేయాలని మంత్రుల సమావేశం సిఫార్సుచేసింది.

ప్రాదేశిక దృష్టిలో పరిశీలించేందుకు 10 రాష్ట్రాలలోని 29 ప్రాజెక్టులను అధ్యయనం బృందం ఎంపిక చేస్తున్నది. రాష్ట్ర ఎక్జిక్యూటివ్ అధికారులతో కలసి ప్రతి ప్రాజెక్టును సందర్శించి సవివరమైన అధ్యయనం చేయటం జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్, కర్నాటకలలోని తుంగభద్ర ప్రాజెక్టు, తమిళనాడులో దిగువ భవానీ, మహారాష్ట్రలోని వీరా కాల్వను, ఎత్తిపోతల పథకం మయూరాక్షి ప్రాజెక్టులను ప్రస్తుతం యీ బృందం అధ్యయనం చేస్తున్నది.

బీడీ కార్మికుల వేతనాల పెంపుపై పాక్షిక సమావేశం

న్యూఢిల్లి, నవంబరు 10

దేశంలో ఏ ప్రాంతాలలో బీడీ కార్మికులు కనీస వేతనాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు ఉధృతమైనా ఎటువంటి సమస్యలు ఏర్పడినా కేంద్రం త్రైపాక్షిక సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

1966 బీడీ సిగార్ కార్మికుల చట్టాల అమలులో ఏర్పడిన అవరోధాలను పరిశీలించే సంక్షేమ నిధి పి సి యో గ [illegible] విషయమై కూడా సమావేశం చర్చిస్తుంది.

బీడీ కార్మికుల కనీస వేతనాల నిర్ణయం, పునర్వ్యవస్థీకరణ రాష్ట్ర ప్రభుత్వాల అధికారానికి సంబంధించినదైనప్పటికీ, వేతనాల పెంపుదలను సంబంధించి జాతీయ స్థాయిలో ఒకసారి చర్చించడం జరగింది.

గత సెప్టెంబరులో జరిగిన రాష్ట్రకార్మిక మంత్రుల సమావేశంలో బీడీ కార్మికుల వేతనాలు 1000 బీడీలకు కనీసం రు. 4.50 రు. 5 మధ్య పెంచాలని నిర్ణయం జరిగింది. ఈ నిర్ణయం 19వ మే లోపుగా అమలులోకి తేవాలని కూడా నిర్ణయం జరిగింది.

అయితే ఇంతకు ముందే ఇంతకన్నా అధికంగా చెల్లిస్తున్న రాష్ట్రాలకు యీ నిర్ణయంపట్ల ఆందోళన కలిగింది. ఈ విషయం కూడా చర్చకు వచ్చింది.

కలకత్తాలో భూగర్భ రైల్వే పథకానికి సోవియట్ పరికరాలు

న్యూఢిల్లి, నవంబరు 10

కలకత్తా మెట్రో రైల్వే నిర్మాణానికి అవసరమైన సకల పరికరాలను సోవియట్ యూనియన్ 977 లో సరఫరా చేస్తున్నది.

ఆ ఏడాది జనవరిలో తిరిగి కేంద్ర మంత్రివర్గం చేసిన అనుమతి ప్రకారం రు. 250 కోట్ల పథకానికి సంబంధించిన అనిశ్చిత దీనిలో తొలగిపోయింది.

1972-73 లో అమోదించబడిన ఈ పథకానికి మొదట అనుకున్న మొత్తం రు. [illegible] కోటు ఖర్చవుతుంది. ఇది 1971 లో పూర్తవుతుంది.

సెప్టెంబరులో ట్రాన్స్‌పోర్టు ప్రాజెక్టు (రైల్వే) పెంపుకై పరిచయం చేసిన 10-8-74 లో మూడో సంప్రదింపుల ప్రకారం వ్యయం అంచనా రు 250 కోట్లకు పెరిగింది. దీనికి కేంద్ర మంత్రివర్గం మొత్తం పథకాన్ని పునఃపరిశీలించవలసి వచ్చింది.

భీమవరంలో ఈనెల 15 న సంయుక్త ప్రదర్శన

భీమవరం నవంబరు 10

20 అంశాల కార్యక్రమానికి తోడ్పాటుగా ఈనెల 15 వ తేదీన భీమవరంలో కాంగ్రెస్ కమ్యూనిస్టుపార్టీల సంయుక్త నాయకత్వాన జరిగే ప్రదర్శన, బహిరంగసభలకు చురుగ్గా సన్నాహాలు కొనసాగుతున్నాయి.

ఎమ్మెల్యే మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు బహిరంగసభలో ప్రసంగిస్తారు.

ప్రదర్శన సన్నాహాల సందర్భంగా ఇటీవల కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీ సంయుక్త అధ్యక్షత జరిగిన సమావేశంలో కార్యక్రమాన్ని రూపొందించుకున్నారు.

ఎడిగ కార్మికుల తాలూకా కమ్యూనిస్టు సమితి నిర్వహించిన కార్యదర్శి శ్రీ కె. సత్యనారాయణమూర్తి పట్టణకమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ పీరవలి సత్యనారాయణ మజీ శాసనసభ్యులు శ్రీ కాచు వెంకట్రాయుడు, జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ బి. మల్లయ్య, జిల్లా అడిహాక్ కాంగ్రెసు కమిటీ సభ్యులు వద్దనాథం, జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ బి. ఎస్. రాజు టౌన్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ నారాజు సుబ్బారావు, ప్రభృతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఆలమూరులో ప్రదర్శన

ఎఫ్.యల్.సి.సి ఎస్. లచే

ఆలమూరు నవంబరు 10

అంక భూములను పీట్టు లేరి కో ఆపరేటివ్ సొసైటీలను లీజుకివ్వాలని డిమాండ్ చేస్తూ ఆలమూరులో యూ సొసైటీల ఆధ్వర్యాన ప్రదర్శన జరిగింది.

ఈ ప్రదర్శనకు తాలూకా కమ్యూనిస్టు సమితి నిర్వహించిన కార్యదర్శి శ్రీ కె. సత్యనారాయణమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ మేడిశెట్టి సత్తిబాబు తదితరులు నాయకత్వం వహించారు.

ప్రదర్శన అనంతరం నాయకులు తహసీల్దారును కలుసుకుని అంక భూములను యఫ్ యల్. సి. సి. యన్ లకే లీజుకి ఇవ్వాలని రుజువులు చూపుతూ మెమొరాండం సమర్పించారు.

జంగారెడ్డి గూడెంలో ఫాసిస్టు వ్యతిరేక సదస్సు

జంగారెడ్డిగూడెం నవంబరు 10

పశ్చిమగోదావరిజిల్లా భీమవరం తాలూకా ఫాసిస్టు వ్యతిరేక మహాసభ జంగారెడ్డి గూడెంలో కాంగ్రెసు కమ్యూనిస్టుపార్టీల అధ్వర్యంలో ఇటీవల జరిగింది.

రాయల్ థియేటర్‌లో జరిగిన సదస్సులో కనసవర్యులు శ్రీ నాలెం వెంకటరావు అధ్యక్షత వహించారు.

రాష్ట్ర కమ్యూనిస్టుకార్యదర్శి శ్రీ పంకజ అప్పారావు దేశంలో ఫాసిస్టు శక్తుల ప్రమాదాన్ని వివరించి, ఈ శక్తులను ఎదుర్కొనాలని పిలుపునిచ్చారు.

జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు శ్రీ అజీజ్ కాంగ్రెసు కమ్యూనిస్టుపార్టీల ఐక్యంగా కృషిచేసి పేదలకు ఇళ్ళస్థలాల మంజూరుకు కృషిచేయాలని కోరారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎస్ జి పటేల్ శ్రీ జి. వి. రాజేంద్ర ప్రసాద్, శ్రీ జిల్లేపల్లి వెంకట్రాజు శ్రీ కామిరెడ్డి వెంకటరామారావు, ప్రభృతులు ప్రసంగించారు

శ్రీ అక్కిన ఏసుకొండలు వందన సమర్పణ చేశారు.

అంతకుముందు కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యాన ప్రదర్శన జరిగి ది.

అధికవర్షాలవల్ల రాష్ట్రంలో అపారనష్టాలు

వేలాదిఎకరాల్లో పంటలుపాడై గోడుగోడుమంటున్న రైతాంగం

విజయవాడ నవంబరు 10

అధిక వర్షాలవల్ల రాష్ట్రంలో పలుచోట్ల ప్రాంతాలలో ఎండలు దెబ్బతిని, ఇళ్ళు కూలిపోయి, అపార నష్టాలు సంభవించినట్లు వార్తలందుతున్నాయి

భీమవరం తాలూకాలో ఎరిచేలకు నష్టం

పశ్చిమగోదావరిజిల్లా భీమవరం తాలూకా వీరవాసరం ప్రాంతంలో ఎండి కోత కొచ్చిన వరిచేలన్నీ నీటమునిగి నేలకు అంటుకుపోయి అధికంగా పూడికపూడి పైరు మొక్కచచ్చి పూర్తిగా పాడైంది అని కోద్దామన్నా వల్లకాదు అంటోంది కొద్దోగొప్పో కోసి, ఎక్కడికక్కడ పోయిదూసి కొట్టితా మామూలు చేసుకోడానికి అవకాశంలేదు రోడ్లు పొంగిలు పూర్తిగా పాడైపోయాయి

ఏదోల దాసవడి ఎక. మో అరఎకరమో మామూలు చేసుకొని మార్కెటుకుపోతే మిల్లదు అదనపుమాసి అతితక్కువ ధరకు అడుగుతున్నారు

ఈ కారణంగా ముఖ్యంగా సన్నకారు రైతాంగం, కౌలుదార్లు అప్పిక్కిగా అపారనష్టానికిగురై దిక్కుతోచని స్థితిలో వున్నారు. ఒక్క వీరవాసరం గ్రామానికి సంబంధించే సుమారు 3 వేల ఎకరాలు పూర్తిగా పాడైపోయింది భీమవరం తాలూకా మొత్తంగా ఇదే పరిస్థితి వుంది

సన్నకారు రైతాంగాన్ని లెవీనుంచి మినహాయించి, హార్వెస్టింగుకు కిస్తు రెమిషన్ నివ్వాలని, ఎండిపనంటకైనా వెంటనే గిట్టుబాటు ధర ఏర్పాటు చేయవలసిందే రైతాంగం తట్టుకోలేదు లోపలగూడపాడు ఏరియాలో గ్రామాల్లో 10 వేల ఎకరాలు పూర్తిగా మునిపోయాయి. 200 యిళ్ళు జలమయమయ్యాయి. మల్లిపార్టిగ్రామాలు సన్నోయిళ్ళు దుకతు. నష్టాలకు గురయ్యారు మొత్తం తాలూకాలో సాగుచేయబడిన లక్ష 21 వేల ఎకరాల్లో సగానికి సగంవంట పూర్తిగా పోయింది

కళ్యాణదుర్గం తాలూకాలో

అనంతపురంజిల్లా కళ్యాణదుర్గం తాలూకా కెట్టూరు గ్రామంలో దాదాపు 120 యిళ్ళు కూలిపోయాయి అందులో 50 యిళ్ళు పూర్తిగా ధ్వంసమైపోయాయి మిగిలినవి చాలా ప్రమాదకర పరిస్థితిలో వున్నాయి.

చెరువు పరిస్థితి కూడా అక్కడక్కడ గండ్లు పడి చాలా ప్రమాదకరంగా తయారైంది. బిమ్మల పాకపోకలు నిలిచిపోయాయి. రైతులు భయాందోళనలు చెందుతున్నారు.

మెట్టభూమిలో వేసిన వేరుశనగ చాలా భాగం దెబ్బతిన్నది. పూతలు కుళ్ళి కాయలు నూమిలో నిలిచిపోయి రైతులు చాలా నష్టపోయారు.

ఈ వూరికి మూడుమైళ్ళ దూరంలోవున్న అయ్యగార్లపల్లి చెరువుకట్టతెగి పొలాలు నీటమునిగి పరిసరాలకు అపారనష్టం వాటిల్లింది.

రాజంపేట తాలూకాలో

రాజంపేట తాలూకాలోని పిల్లి చిన్న నీటిపారుదల చెరువులన్నీ పొంగిపొర్లాయి.

రాజంపేటకు వెళ్ళే ప్రధాన మార్గాలలో ప్రజల రాకపోకలకు అడంకాలుకలిగాయి

కొలేటి ప్రాంతంలో 8 వేల ఎకరాల్లో పంటనష్టం

ఈ మధ్యకాలంలో సంభవించిన అధికవర్షాల వల్ల కృష్ణా జిల్లా - బందరు మేర్లు పాం. కొలేటి గ్రామాల పైనను బాగా నీట ముంచి వేశాయి ఎకరాల్లో ఎకరాల్లో వున్న పంట బాగా నష్టపడినట్లు అంచనా కట్టారు

గుడివాడలంక, పంతిపాడు, కొక్కిలేరులంక, ప్రత్తికోళ్ళంక మొదలయిన లంకభూములేగాక సమీపాన గల పెదవిగ్రామాలైన శ్రీపర్రు, మానూరు, పెనైరా గ్రామాల పైన ప్రభావం. సన్నకారు రైతాంగం ఈ నష్టంతో క్రుంగి పోయారు.

నీటి బాధితుల మట్టిగోడల ఇళ్ళు వర్షానికి కుప్పకూలి బాగా దెబ్బతిని జనానికి నివాస యోగ్యంగాలేవు పశువులకు మేత దొరకటంలేదు అంబులెన్సులు సోకకుండా అధికారులు తీసుకుంటున్నారు.

బాధితులను ఆదుకోవడానికి జిల్లాకలెక్టరు శ్రీ జి. కె. రెడ్డి రు 5000/- సహాయ నిధిగా అందజేశారు ఆర్. డి. ఓ తహసీల్దారు తదితర సిబ్బంది సహాయ కార్యక్రమాలను చురుగ్గా నిర్వహిస్తున్నారు

శాసనమండలి సభ్యునిపిజ్ఞప్తి

కొలేరు పనులకు వచ్చిన నిధుల మూలంగా భీమవరం, తాడేపల్లిగూడెం ఏలూరు తాలూకాలలోని కొలేరు తీర గ్రామాలకు చెందిన, సముద్ర తీర ప్రాంతాలకు చెందిన 9 శాతం ఆయకట్టులో కోతను నిర్దంగావున్న మన్నూరు, ఆయ వరిపైరు పూర్తిగా నీటమునిగాయని శాసన మండలి సభ్యులు శ్రీ పై నారాయణస్వామి ఒక అంశాల అర్థిక కార్యక్రమానికి తోడ్పాటుగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు

ప్రకటనలో తెలిపారు

మునక నష్టాలకు గురైన గ్రామాలకు శిస్తు రెమిషన్ యివ్వాలని లేవి సహాయ అడగాలని, పశువులు ఎడవు, పుడుగు మందులు అప్పుగా యిచ్చి రైతులను ఆదుకోవాలని అధికారులను కోరారు

పెద్దాపురంలో చేనేత కార్మికుల యిళ్ళకు నష్టం

పెద్దాపురంలో ప్రధానమైన నివాస ప్రదేశాలలో చేనేత కార్మికులు యిళ్ళు కొన్ని పూర్తి పడిపోయాయి కొన్ని గోడలు కూలాయి కొన్ని యిళ్ళలో మగ్గాలగుంటలు నీరు మునిగాయి దాంతో చేనేత కార్మికులు వనుకబోయి పస్తులుండే పరిస్థితిపడుతోంది

శ్రీ గోరు వీర్రాజు శ్రీ వృద్ధి సూర్యారావు తదితరులు పెద్దాపురం తహశీల్దారుకు వినతిపత్రం ఇచ్చారు

ఈనెల 9 న రెవిన్యూ ఇన్‌స్పెక్టరు వచ్చి యిళ్ళు తనిఖీ చేసి క్రాసుకొని వెళ్ళారు. సహాయం చేయటానికి తనవంతు ప్రయత్నిస్తామని వాగ్దానం చేశారు తనిఖీ సందర్భంలో శ్రీయుతులు ఇళ్ళ అప్పారావు వి. కృష్ణ గోరు వీర్రాజు, పి. సూర్యారావు తదితరు లున్నారు.

చీరాల తాలూకాలో నీట మునిగిన యిళ్ళు

ప్రకాశంజిల్లా చీరాల తాలూకా యీ పూరు పాలెంలోని నీరాగం పేటలో ఎల్లవు ప్రాంతంలో వున్న సుమారు 500 యిళ్ళు పూర్తిగా నీటిలో మునిగిపోయాయి

అక్కడి వున్నవారంతా చేనేతకార్మికులే అయినందున యీ నీటివల్ల వాళ్ళ పనులే పోయాయి

దగ్గరలోవున్న రైలు కట్టకిందగా తూములు పెడితేనేగాని యీ యిళ్ళలో నీరు బైటకు పోయేమార్గం లేదు తహశీల్దారు తాత్కాలిక ఏర్పాట్లు చేస్తున్నారు.

శ్రీకాకుళంలో పంటలకు నష్టం

కృష్ణాజిల్లా దివిలూకా శ్రీకాకుళంలో లంకభూములోని ప్రధాన పంటలైన మిర్చి చిలగడం పైర్లు, సజ్జగ్రామం పూర్తిగా నష్టపోయింది.

మిర్చి, చిలగడం పైర్లకు నాడు దొరకడమే అపాధ్యమయిపోయింది సజ్జగ్రామానికి యీ ల కడుమిపైన ఆధారపడే రైతులు దిక్కుతోచని స్థితిలో వున్నారు.

కనుక ఉపశమనంగా ఎక్కువగా, సబ్సిడీ రేటుమీద సమితిద్వారాగాని స్థానికవ్యాపారుల ద్వారాగాని విత్తనాలు, రసాయనిక ఎరువులుఅందజేయాల్సిందిగా రైతులు కోరుతున్నారు.

జూపూడి-బ్రాహ్మణకోడూరు రోడ్డుకు గండ్లు

ఇటీవల జరిగిన వర్షాలవల్ల జూపూడి - బ్రాహ్మణ కోడూరు - గుంటూరు బస్ రోడ్డు గండ్లుపడి బండ్లు పోవటానికిగాని, మనుషులు నడవటానికిగాని వీలులేకుండా పోయింది ఈ రోడ్డు జిల్లా ఎరువుకే వారి ఆధీనంలోవుంది

ఈ రోడ్డు పాడైనందున కార్డ్ వర్క్ కొండవీడువారిపాలెం, పెదపాలెం, దేవలింగయపాలెం జూపూడి గ్రామాల ప్రజల రాకపోకలకుబాధలుప్పుపడిగావుంది.

కనుక బ్రాహ్మణకోడూరు, జూపూడి మల్లయ్యలింగం భవనంలో జరుగుతుంది.

సభలు సమావేశాలు

ప్రకాశంజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం ఈనెల 16 వ తేదీన ఒంగోలు మల్లయ్యలింగం భవనంలో జరుగుతుంది.

పాసిసుశక్తులపట్ల అప్రమత్తత

సత్తెనపల్లి తాలూకా మహాసభ పిలుపు

సత్తెనపల్లి, నవంబరు 10

ఈనెలలోనే రూపాల్లో విభిన్న కార్యకలాపాలు సాగించే ఫాసిస్టు శక్తులవల్ల అప్రమత్తంగా వుండాల్సిన అవసరం భారత దేశంలోని అభివృద్ధి చెందుతున్న దేశాల కెంతైనా వుందని యీ క్రింద ఈనెల 5 న జరిగిన తాలూకా ఫాసిస్టు వ్యతిరేక మహాసభలో పిలుపు ప్రముఖులు అన్నారు

మహాసభకు శ్రీనాలాల సోమయాజులు అధ్యక్షత వహిస్తూ, బోయిలట్ యూనియన్ అవతరణ అనంతరం ప్రపంచ చరిత్రలోనే ఒక నూతన అధ్యాయం ప్రారంభమైందని, అప్పటినుండి కూడా కాంగ్రెసు వైఖరి ఫాసిస్టుల వ్యతిరేకమైనదే వుందని, అది ఏర్పాటులో వున్న ఎత్తు న్యాయాన్ని కోరుకునే వారు ప్రతిఘటించి పోరాడాలని అన్నారు.

జిల్లా కాంగ్రెస్ నాయకులు, జిల్లా శాంతి సంఘం నాయకులు శ్రీ వుప్పుల సుబ్బారెడ్డి మాటాడుతూ సోషలిస్టువ్యవస్థకు స్వాతంత్ర్యవాద వ్యవస్థకు గల తారతమ్యాన్ని భారత దేశానికి స్వాతంత్ర్య పోరాట కాలం నుండిగల ఫాసిస్టు వ్యతిరేక ఉద్యమచరిత్రని వివరించారు

జిల్లా శాంతి సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ డి. ఆప్పారావు శాంతి సంఘ తరఫున అది ప్రపంచ శాంతికై పాటుపడుతున్న కృషిని, ఫాసిస్టు వ్యతిరేకోద్యమ ప్రాముఖ్యతను వివరించారు

జిల్లా శాంతి సంఘ కార్యదర్శి శ్రీ పి. ఆర్ ప్రకాశరావు ఫాసిస్టుశక్తుల ప్రమాదాన్ని 20 అంశాల కార్యక్రమం అమలు జరిపించుకోవలసిన అవసరాలను పొక్కి చెప్పారు

20 అంశాల అర్థిక కార్యక్రమాన్ని బలపడుతూ జిల్లా కాంగ్రెస్ నాయకులు నాళం నరసింహారావు తీర్మానం ప్రవేశపెడగా, జిల్లా వ్యవసాయకార్మిక కాంగ్రెస్ నాయకులు శ్రీ అంబటి సుందరరావు దానిపై ప్రసంగించిన అనంతరం సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

తాలూకా శాంతి సంఘం

శ్రీ నాలాల సోమయాజులు అధ్యక్షులుగా పత్తెపురి తాలూకా శాంతి సంఘ కమిటీ ఎన్నికైంది.

శ్రీ శ్యామల వెంకటేశ్వరరెడ్డి ఉపాధ్యక్షులుగా, శ్రీ కానుకలపాటి ఎత్తయ్య కార్యదర్శిగా, శ్రీ మార్నుల హనుమంతరెడ్డి సహాయ కార్యదర్శిగా, శ్రీ రావణ హనిమిరెడ్డి కోశాధికారిగా మరొక గురు కమిటీ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు యింకా 4 గురిని కో-ఆప్టు చేసుకోవాలని నిర్ణయించారు.

సదస్సానంతరం జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీ నాళం నరసింహారావు తాలూకా శాంతి సంఘ కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు

వినుకొండతాలూకాలో ఫాసిస్టు వ్యతిరేక ప్రచారం

వినుకొండతాలూకా తుమ్మూరుగ్రామంలో అక్టోబరు 30 వ తేదీన జరిగిన ఫాసిస్టు వ్యతిరేక మహాసభకు గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ జి.వి రమణరావు అధ్యక్షత వహించారు. 500 మంది హాజరయిన యీ సభలో కాంగ్రెసునాయకులు శ్రీ అనుముల వెంకటేశ్వర్లు, వెనుకబడినతాలుకాల కాంగ్రెసు నాయకులు శ్రీ బూసా ఓబయ్య, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎం. శివ ప్రసాద్. తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ యార్లగడ్డ శేషయ్య, కమ్యూనిస్టు నాయకులు శ్రీ పులుపుల శివయ్య ఉన్నత నించుచూ ఫాసిస్టు శక్తులతో పోరాటానికి ప్రజలు ఐక్యంగా నిలవాలని కోరారు

ప్రధాన 20 అంశాలఅర్థికకార్యక్రమాన్ని బలపర్చుతూ, దాని అమలుకు ప్రజలు చొరవ తీసుకోవాలన్నారు.

అక్టోబరు 31 వ తేదీ సిద్దిపండ ఫాసిస్టు వ్యతిరేక మహాసభకు కో. ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు శ్రీ తత్వా గురునాథం అధ్యక్షత వహించారు డాక్టరు రావూరి సాంబయ్య, కాంగ్రెసు నాయకులు శ్రీ అనుముల వెంకటేశ్వర్లు తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ వి శివప్రసాద్, తాలూకా రైతు నాయకులు శ్రీ యార్లగడ్డ శేషయ్య ప్రసంగించారు.

కస్తూరిబా ప్రార్థనా మందిరానికి శంకుస్థాపన

కడప నవంబరు 10

కస్తూరిబా గాంధీ స్మారకంగా నిర్మించే సముదాయంలో భాగంగా కస్తూరిబా ప్రార్థనా మందిరానికి రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ పి. జనారెడ్డి యిటీవల శంకుస్థాపన చేశారు.

మహిళా సంక్షేమ మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి యీ పథకానికి అధ్యక్షతవహించారు

గాంధీ శత జయంత్యుత్సవాల సంవత్సరం 1969 లో కస్తూరిబా గాంధీ స్మారక సముదాయాన్ని నిర్మాణం చేసిన వివరాలను కూడా జిల్లా కలెక్టర్ శ్రీ సంజీవరెడ్డి వివరించారు.

అంతకుముందు కస్తూరిబా కమిటీ కార్యదర్శి ఆర్. రంగనాథన్ అతిథులకు స్వాగతం పలికారు

పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ రాజన్ వందన సమర్పణ చేశారు.

హుజూర్‌నగర్‌లో పంచాయతీ రజతోత్సవాలు

హైదరాబాద్, నవంబరు 10

హుజూర్‌నగర్ తాలూకాలో పంచాయతీ రాజ్ రజతోత్సవాలు కోదాడలో యువజనులు, బాలలు జరిపిన ప్రదర్శనతో ప్రారంభమయ్యాయి ప్రదర్శనలో 20 అంశాల అర్థిక కార్యక్రమానికి తోడ్పాటుగా నినాదాలిచ్చారట్లాయి.

ఈ సందర్భంగా హుజూర్‌నగర్, కోదాడ పట్టణాలలో జరిగిన సమావేశాలకు వరుసగా శ్రీయుతులు కె. ఓంకారం బి వాసిరెడ్డి అధ్యక్షత వహించారు

ఈ రెండు సమావేశాలకు హాజరయిన శ్రీ కె జితేందర్ రెడ్డి పంచాయతీ సభ్యుల సుదీర్ఘంగా ప్రసంగిస్తూ 20 అంశాల అర్థిక కార్యక్రమానికి పూర్తి తోడ్పాటు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు

లారి క్రిందపడి 28 గొర్రెలు మృతి

పాల్వంచ, నవంబరు 10

కొత్తగూడెం నుండి మణుగూరు వైపు వెళుతున్న ఎంగ్రేటెడ్ కాంట్రాక్టు చెందిన లారి ఈనెల 6 వ తేదీన వాల్వాండవద్ద గొర్రెలపై దూసుకొని పోయిన ఫలితం మొత్తం 28 గొర్రెలు ముడిచిపోయాయి మరో ఏడు గొర్రెలకు తీవ్రమైన గాయాలు తగిలాయి

అనిపోయిన గొర్రెలలో 6 కేశవపురానికి చెందిన శ్రీ చీమల మల్లయ్యకు మిగతా ఎనిమిది గొర్రెలు నరాల మల్లయ్యకు చెందినవి

గొర్రెల యజమానులు చాలా దీనపాడుతూ తమకు తెలుపవలసిందిగా కోరగా శ్రీ తీ మేరు. 3 వేలు అప్పు తెచ్చుకొని ఈ గొర్రెలను కొనుక్కున్నారు

లారి డ్రైవర్ పరారయ్యాడు (వి.వ

మాట్లాడే శక్తి కోల్పోయిన మావో

న్యూయార్క్, నవంబరు 10

మావోకు మాట్లాడే శక్తి పోయింది. చివరికి అతనికెవరైనా వస్తే ఆయన వేదాల కనిపించినా బట్టి విషయం చెప్పేందుకు వీలుకుదుట అవసరం వచ్చిందని న్యూస్ వీక్ వత్రిక నిన్న రాసింది.

సాధారణ సంభాషణంతు ఆయన సాగించలేడు. కనుక ముగ్గురు మహిళా సహాయకులు ఆయన మాట్లాడేప్పుడు వేదాల కనిపిస్తుంది ఆ గ్రంథాన్ని గమనిస్తారు తిరిగి వచ్చి వివరిస్తారు అని విషయం వివరిస్తారు.

"మోదిస్తున్నట్లుగా ఆయన తల ఊపగానే నీకుగుడు దూసి మాస్టీటింగ్ అతిథులకు విషయాన్ని అనువదిస్తుంది వారికి వద్దకి భాగా అంతాటయింది

"వారికి నేను చెప్పే విషయాలు పెద్దగా చినరు" అని ఇటీవల పెకింగ్ వెళ్లిన వస్త్రమజర్నలిస్ట్ చాన్ ఆల్ హెల్మ్ బోట్ స్మిత్‌లో మావోఅన్నారు దానికి వనూవాసంగా "నీటిచుక్కలు తాకిడికి బండరాళ్ళుకూడా అరుగుతాయి"అని స్మిత్ అన్నారు. దురదృష్టకరం మేమంటే తన వద్ద 'అంగీకరు ఎగురలేదు" అనిమావో వమర్శించారు.

మొత్తంమీద మావో ఇంకా కోపాలు వెయ్యాలంటే సరదాగా కబుర్లుచెప్పడం నాగిస్తూనే ఉన్నారు అమెరికా విదేశాంగ మంత్రి కిసింజర్ ఏదో అతిగా చేసెయ్యాలని ప్రయత్నిస్తున్నట్లు స్మిత్‌కు చెప్తూ కిసింజర్ 'వదిలేస్తే ఏమి తగిలినట్టు కుంటున్నట్టుంది" అన్నారు.

మృత్యుగహ్వరంలో చౌ ?

స్మిత్ పెకింగ్‌లో ఉన్నప్పుడు ప్రధాని చౌ-ఎన్-లై ఆరోగ్యంవస్తావన రాలేదని న్యూస్‌వీక్ రాసింది.

చౌ ఎన్ లై నిజంగానే లోపల అనారోగ్యమేనా లేక ఆయన ఆరోగ్యం గురించి జర్నలిస్టులు అడుగగా ఆయన చావుదుమని ఎద్దేశించారు. చాలా వారాకరిస్తున్న ఎడుపు కాన్సరితో అయిన నాలుగ్రతుకుళ్లో ఉన్నట్లు న్యూసిక్ కథనం.

బొంబాయిలో జౌళి కార్మికుల మహాసభ

నవంబర్ 21 న

బొంబాయి నవంబర్ 10

అఖిల భారత స్థాయిలో ఇక్కడి నవంబర్ 21 నుండి మూడు రోజులపాటు జరిగే జౌళి పరిశ్రమ కార్మికుల మహాసభలో కార్మికులు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలను చర్చిస్తారు.

ఈ మహాసభ ఎ ఐ టి యు సి పతాకాల క్రింద ముంబై స్థిత్ కాంగ్రెస్ యూనియన్ ఏర్పాటు చేస్తున్నది.

సంఘటితమయ్యే రంగంలోని కార్మికులతో పాటు, మరమగ్గాల, చేనేతశాలల చెందిన కార్మిక ప్రతినిధులు కూడా మహాసభకు ఆహ్వానించబడ్డారని ముంబై గిర్నీకాంగర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి వి. చిట్నిస్ తెలియచేశారు.

ఎ ఐ టి యు. సి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. డాంగే మహాసభకు హాజరవుతారు.

కోతులపై వైద్య పరిశోధనలు

న్యూఢిల్లీ, నవంబరు 10

శాస్త్రవేత్తల చేతులలో వేలాదికోతులు మరణిస్తున్నాయి వాటి పేదరికాలను పడ్డుగా మూడులో చుడుకు పుట్టించి మందులను ఇంజెక్షన్ ద్వారా శాస్త్రవేత్తలు పంపుతారు కొన్ని కోతులను మత్తుపదార్థాలను,విషాలను రిసాయనాలను ఇచ్చి అది మెలికలు తిరుగుతూ చెప్పి దిగామరణిస్తుంటే శాస్త్రవేత్తలు "పరిశోధనలు" చేస్తారు.

ప్రపంచమంతటా పున్న పరిశోధన సంస్థలలో లక్షలాది కోతులు ఈవిధంగా మరణిస్తున్నాయి.

శాస్త్రవేత్తలు పరిపోషణకోసం కోతులపై పరిశోధన నిర్వహించటంలేదు ఈ పరిశోధనలను వారు నిర్వహించక పోతే ప్రపంచం పోలియో వాక్సిన్ లభ్యమై వుండేదికాదు. కోతులపై సంవత్సరాల తరబడి శాస్త్రవేత్తలు పరిశోధనలు నిర్వహించనందునే ప్రస్తుతం ప్రాణాలను నిలబెట్టే అనేక మందులు అందుబాటవుతున్నాయి.

కోతులపై పరిశోధనలు జరుపుతున్న 14 దేశాలకు చెందిన 100 మంది శాస్త్రవేత్తలు ఇటీవల ఇక్కడి వారం రోజుల పాటు తమపరిశోధనలనుసమీక్షించి భవిష్యత్తులో తమకు ఎక్కువ కోతులు అవసరమవుతాయని తెలిపారు.

చిలెలుకలు, ఎలుకలు, సీనుపందికొక్కులు, కుక్కలు, పిల్లులు, కోళ్ళపై కూడా శాస్త్రవేత్తలు పరిశోధనలు జరుపుతున్నారు శరీర నిర్మాణం, రోగ పద్ధతి తదితర అంశాలపై కోతులకు, మానవులకు సామ్యం వున్నందున పరిశోధనలకు శాస్త్రవేత్తలుకోతులనుకోరుతున్నారు.

ఇండియా నేషనల్ సైన్స్ అకాడమీ యీ గోష్ఠిని ఏర్పాటు చేసింది. ప్రపంచంలో ఇటువంటి గోష్ఠి జరగటం ఇదే మొదటిసారి వైద్య పరిశోధనకు అనేక రంగాలలో కోతులు వినియోగించబడుతున్నవని చెప్పారు.

భారత వైద్యశాస్త్ర సంస్థ డైరెక్టర్ శ్రీ వి కామలింగస్వామి గోష్ఠిని ప్రసంగిస్తూ పరిశోధనశాలల్లో కోతులనుబందీగా చేయటం సరైన పద్ధతి కాదని ప్రస్తావిస్తూ మరింత జాగ్రత్తగా కోతులను వినియోగించాలని కోరారు.

కోతులపై మాము 50 ప్రయోగాలు జరిపామని, మానవులకు "పిడికిలి" అనే మెదడు సంబంధమైన వ్యాధిపాలైనట్లుగా తెలుసుకోవేందుకు కోతుల మెదళ్లను గాలి బుడగలా ఉప్పొంగుట చేశామనిసర్జరీ జంగ్ ఆస్పత్రికి చెందిన శ్రీ రామదారి తెలిపారు.

కోతులపై విష పూరిత పదార్థాలను తనిపి చి వాటి పాలియాలలో చుట్టు మూసివు పట్టి పేగులను హైదరాబాదులోని పాస్టిక్సోర్ పరిశోధనా సంస్థకు చెందిన డైరక్టర్ భగవాన్ చెల్లదేచెప్పారు.

ఇలువంటి పరిశోధనలకు లక్షలాదివేల కోతులను ఉపయోగించటం జరిగిందని ఢిల్లీ యూనివర్శిటీకి చెందిన ప్రొఫెసర్ ప్రవాట్ తెలియచేశారు.కోతులపై చేసిన పరిశోధనలు కోతులను శుభ్రపోతున్నదని అంచనవల్ల కోతులను మందగా పెంచి అవి సంతానోత్పత్తి చేసేటు చేయటం అవసరమని అయనన్నారు.

కోతులపై 30 రకాల పరిశోధనలను తాను ఏవిధంగా నిర్వహించిందీ న్యూఢిల్లీకి అన్నతికి చెందిన గాటీ డేమిరి వివరించారు

రిపబ్లికన్ పార్టీ తగాదాల్లో చిక్కుకోవడం వుద్దేశంలేనే 1976 లో జరిగే అమెరికా ఎన్నికల్లో ప్రెస్టిడెంటుగా ఉపాధ్యక్ష పదవికి పోటీ చేయరాదని నిర్ణయించుకున్నానని ఉపాధ్యక్షులు నెల్సన్ రాక్ ఫెలర్ నిన్న వాషింగ్టన్‌లో ప్రకటించారు.

రిపబ్లికన్ పార్టీ తగాదాల్లో చిక్కుకోవటం తన అభిమతం కాదని అయనన్నారు.

టంగుటూరులో పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం

మంత్రి సాగిసూర్యనారాయణచే

ఒంగోలు నవంబరు 10

రు. 25 వేల ఖర్చుతో టంగుటూరులో నిర్మించిన పాఠశాల భవనానికి దేవాదాయ మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణ రాజు నిన్న ప్రారంభోత్సవం చేశారు.

ఆనంతవరం గ్రామానికి చెందిన తెలుగు పురం వాసులు 60 మంది భూమి లేని నిరుపేదలను బంజరు భూమి పట్టాలను పొందా ఆయన పంపిణీ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నిక చేసిన టంగుటూరు ఉత్తమ మహిళా మండలికి పోత్సాహక బహుమతులను అయన అందజేశారు.

ఈ సందర్భంగా జరిగిన ఉత్సవంలో మంత్రి ప్రసంగిస్తూ, 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని గూర్చి గ్రామీణ ప్రజలకు తెలియజెప్పాలని, ఈ కార్యక్రమం అమలులో అధికారులను పాత్రిడిచేయాలని ప్రజా ప్రతినిధులకు అయన విజ్ఞప్తి చేశారు

ఈ ఉత్సవానికి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పోతుల చెంచయ్య అధ్యక్షతవహించారు

కవిపావనాల కార్యక్రమం క్రింద టంగుటూరు గ్రామంలో 260 మంది భూమిలేని పేదలకు త్వరలో ఇళ్ళస్థలాలను పట్టాలు యివ్వడం జరుగుతుందని అయన తెలిపారు.

శాసనసభ్యుడు శ్రీ అరేటి కోటయ్య ఒంగోలు సమితి అధ్యక్షుడు శ్రీ కె. రామలింగారెడ్డిలు కూడా ప్రసంగించారు.

అంతకుముందు మంత్రి చెన్నకేశవ స్వామి దేవాలయం, నాగేశ్వరస్వామి దేవాలయాలను సందర్శించారు.

సాంస్కృతి పాఠశాలను ప్రారంభించాలని దర్శకులు కోరిన విషయాన్ని ప్రస్తావిస్తూ నాగేశ్వరస్వామి దేవాలయానికి వ్రత సంవత్సరం వచ్చే అదాయంలో 20 వేలు మిగులు వున్నందున అ ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుందని అయన తెలిపారు

బ్రాంచ్ దేవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ యం. రామచంద్రరావు వందన సమర్పణ చేశారు.

రెండో ఉపగ్రహ ప్రయోగంపై భారత్ - సోవియట్ చర్చలు

బెంగుళూరు, నవంబరు 10

సోవియట్ యూనియన్, భారత దేశాల నుమ్య రేపు యిక్కడి జరిగే చర్చలలో, రెండవ శాస్త్రీయ భారత ఉపగ్రహ ప్రయోగానికి సంబంధించిన విషయాలకు తుదిరూపం యివ్వనున్నట్లు తుంది.

భారతీయ శాస్త్రవేత్తలతో ప్రాథమిక చర్చలు జరిపేందుకై, 18 మంది సభ్యులతో కూడ సోవియట్ బృందం నిన్న ఇద్దరు సభ్యులు రేపు యిక్కడికి వస్తారు.

భారత శాస్త్రీయ ఉపగ్రహ ప్రాజెక్టు డైరెక్టరు ప్రొఫెసర్ యు. ఆర్. రావు భారత శాస్త్రవేత్తల బృందానికి నాయకత్వం వహిస్తారు.

నవంబరు 14 వ తేదీన సోవియట్ బృందంలోని యితర సభ్యులు బెంగుళూరు వస్తారు.

భారత అంతరిక్ష పరిశోధనసంస్థ చైర్మన్ ప్రొఫెసర్ యస్ ధావన్ తుది దశకు చేరుకున్న ప్రయోగానికి నాయకత్వం వహిస్తారు

సోవియట్ యూనియన్ నుండి 1977 సం సంవత్సరంలో ఏదో ఒక సమయంలో రెండవ ఉపగ్రహం ప్రయోగించ బడుతుందని గోడిక్టు ప్రొఫెసర్ రావు చెప్పారు రెండవ ఉపగ్రహ ప్రయోగానికి ఉపయోగించాల్సిన వాహనం విషయంలో యిది వరకే ఒప్పందం సంతకాలు జరగాయని త్వరలో జరుగనున్న చర్చలలో ఆ ఒప్పందానికి సంబంధించిన వివరాలను తుదిరూపం యివ్వబడుతుందని చెప్పారు

రెండవ ఉపగ్రహానికి సంబంధించిన పరిశోధనాంశాలపై చర్చలు జరుగుతాయి ఆ ఉపగ్రహం ప్రస్తావరంనుండి ప్రయోగించేటి తరవాత నిర్ణయించబడుతుంది.

ఖాకక్యలో ఆరుమాసాల పరిశ్రమ పనిని పూర్తి చేసిన తొలి ఉపగ్రహం అర్యభట్ట ఎవిధంగా పని చేస్తున్నదీ, ఇప్పుడు జరిగే చర్చలలో సమీక్షించడం జరుగుతుంది. ఆ ఉపగ్రహం చాలా బాగా పని చేస్తోందని ఒక ప్రకటన అయన సమర్పణం చెప్పారు

ఆర్యభట్ట గత ఏప్రిల్ 19 వ తేదీన మాస్కో సమీపంలో వున్న కెప్పుటెకి కాస్మోడోమ్ నుండి ప్రయోగించబడిన విషయం పాఠకులకు విదితమే

కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రెడ్డి సత్యానికి జోహార్లు

చింతలపూడి, నవంబరు 10

చింతలపూడి తాలూకా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు శ్రీ రెడ్డి సత్యం మృతిని పురస్కరించుకుని శ్రీ పంటానాగిభూషణం అధ్యక్షతన సంతాపసభ జరిగింది.

శ్రీయుతులు బండి సదానందమూర్తి, కల్లాప్రవూర్ణ సంబూరిదిమ్మాసమహర్షి, గాదిరాజు వెంకట్రాజు, గోదానరసింహమూర్తి ఉపన్యాసోత్తంలు శ్రీ సత్యం జీవిత విశేషాలను తమ ప్రసంగాలలో తెలియ జెప్పి జోహార్లర్పించారు.

శ్రీసత్యం శిలావిగ్రహ ప్రతిష్ఠకై కమిటీని ఏర్పాటు చేశారు (వి. వి.)

రైస్ అండ్ అయిల్ మిల్లు కార్మికుల సమావేశం

మామిడికుదురు నవంబర్ 2

మామిడికుదురు తాలూకా చెరుకు రైస్ అండ్ ఆయిల్ మిలు వర్కర్సు సమావేశం శ్రీ సి వీరభద్రయ్య అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ టి వెంకట్రామనరస్యయ్య తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ ఫీమయ్య 20 అంశాల ఆర్థిక కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు.

యూనియన్ కార్యదర్శి శ్రీ సుబ్బారావు, అసిస్టెంటు కార్యదర్శి శ్రీ గంగాధర్, శ్రీ ప్రసాద్ కార్మికుల సమస్యలపై ప్రసంగించారు.

వెహికిల్స్ అమ్మబడును

1952 మోడల్ చెవర్‌లెట్ ఫైలిన్ డీలక్స్ కారు. కొట్టు వాడేదా ఉన్న 1952 మోడల్ చెవర్‌లెట్ వ్యాను మంచి కండిషన్‌లో ఉన్నవి వెంటనే అమ్మకమునకు గలవు టీటిని డీలర్‌కుకూడ మార్చు కొనవచ్చును. వివరములకు : అంబికా కెమికల్ బ్రాడక్ట్సు, పవర్ పేట, ఏలూరు.

పోయినది

చేకూరి అరుణ, మెమొరాండమ్ ఆఫ్ మార్కెట్స్, యస్. యస్. సి. పబ్లిక్ ఎగ్జామినేషన్ ఎప్రిల్, 1975,రిజిష్టరు నెం 41849 నందిగామ బస్‌స్టాండ్‌లో దీ. 1-11-75 న పోయినవి దొరికిన వారు యీ క్రింది అడ్రసుకు పంప ప్రార్థన. బహుమతి కూడా ఇవ్వబడును

అడ్రసు :

హెడ్ మాస్టర్, జడ్. పి. హైస్కూలు. కోనాయపాలెం, నందిగామ తాలూకా.

బీహార్ రిలీఫ్ సెంటర్

బి. యం. దాస్ రోడ్, పాట్నా-4.

భారత కమ్యూనిస్టుపార్టీ, అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్, భారత కిసాన్‌సభ, భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్, అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్, అఖిల భారత యువజన సమాఖ్య, భారత జాతీయ మహిళా సమాఖ్యలచే సంయుక్తంగా నిర్వహించ బడుతుంది.

బీహారు వరద బాధితులకు ధనరూపేణా, వస్తురూపేణా సహాయం చేయండి !

విరాళాలన్ని ఈ కింది అడ్రసుకు పంపాలి.

చెక్కులు, డ్రాఫ్టులు పంపేవారు "బీహార్ రిలీఫ్ సెంటరు" పేరుమీద పంపించాలి.

డా॥ హరి అనుగ్రహనారాయన్
కార్యదర్శి 'బీహార్ రిలీఫ్ సెంటర్'
రోడ్ నెం 6 రాజేంద్ర నగర్, పాట్నా 800016.

శ్రీ కోనూరు కన్నయ్యకు సన్మానం

విజయవాడ, నవంబరు 9

"ఆధ్యాత్మిక - రాజకీయ వేత్త" శ్రీ కోనూరు కన్నయ్యకు నేటి సాయంత్రం స్థానిక పోనోజిన్ హాలులో స్వాగత సమితి ఆధ్వర్యాన సన్మానం జరిగింది.

సభకు శ్రీ కొలారు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. శ్రీమతి చెన్నుపాటి విద్య శ్రీయుతులు పాతూరి నాగభూషణం, వి వెంకటేశ్వరరెడ్డి తాళ్ళూరి చిత్తరంజన్ దాస్, బోంపల్లి బాపయ్య ప్రభృతులు వుపన్యసించారు.

శ్రీ కోనూరు కన్నయ్యగారి రాజకీయ సేవలను వక్తలందరూ కొనియాడారు.

స్వాగత సమితి తరపున శ్రీ ఆర్గి పార్థసారథి శ్రీ కన్నయ్యకు సన్మానపత్రాన్ని చదివి సమర్పించారు.

శ్రీ కోనూరు కన్నయ్య సన్మానానికి తమ కృతజ్ఞతలను తెలియ చేశారు.

రాగితీగెల దొంగలకు 6 గురికి శిక్షలు

—సత్తెనపల్లిలో

సత్తెనపల్లి నవంబరు 8

గుంటూరుజిల్లా సత్తెనపల్లి తాలూకా నర్వెపాడు గ్రామసమీపంలో సుమారు 13600 విజ్ఞానగనపల్లిక్రిందకి రాగితీగెను దొంగిలించిన సరాసరి 6 గురు వ్యక్తులకు సత్తెనపల్లి 2 వ కైనా మేజిస్ట్రేట్ 16మాసాల దొస్సిన కఠినశిక్ష విధించారు.

నిందితులు దొంగతనం చేసిన తీగెలతో సహా పట్టుబడ్డారు. వారిలో కడియాల రామయ్య, చదరవాడి శేషాజీ, కనుమూరి జగన్నాధం, మస్తాన్ రావు, మిలిటరీ పురుషోత్తయ్యలు మస్తాన్ వున్నారు.

ఈ కేసును సత్తెనపల్లి సర్కిల్ ఇన్స్పెక్టరు శ్రీ బాబూరావు దర్యాప్తు చేశారు. (వి వి.)

నెలల తరబడి లేడీ డాక్టరులేని ఆస్పత్రులు

కవిగిరి, నవంబరు 10

ప్రకాశం జిల్లా కవిగిరి ఆస్పత్రిలో 6 నెలలనుండి లేడీ డాక్టరులేక ఆడవాళ్ళు చాలా యిబ్బందులకు గురవుతున్నారు.

జిల్లాలో రెండవ పెద్దదైన ఈ ఆస్పత్రికి 20, 30 మైళ్ళనుండి రోగులు వస్తుంటారు. నిత్యం 1, 2 వందలమంది అడవాళ్ళు వస్తుంటారు. లేడీ డాక్టరు లేని కారణంగా ఆడవాళ్ళు రావడం తగ్గింది వచ్చినవాళ్ళు యిబ్బందులకు గురికావటం జరుగుతున్నది.

తక్షణమే ఈ ఆస్పత్రికి లేడీ డాక్టరును నియమించి ప్రజలు కోరుతున్నారు.

పోలవరంలో

ఎర్పేడు గోదావరిజిల్లా, పోలవరం ఆస్పత్రిలో సుమారు 8 మాసాల నుండి లేడీ డాక్టరు లేనికారణంగా స్త్రీలు కాన్పులు తదితర విషయాల్లో ఇబ్బందులకు గురవుతున్నారు.

ప్రధాన కేంద్రమైన యీ ఆస్పత్రికి యిన్నాళ్ళు లేడీ డాక్టరు లేకపోవడం ప్రజలకు తీవ్ర అసంతృప్తి కలుగచేస్తున్నది ప్రభుత్వం తక్షణమే యీదుస్థితిని నివారించాలని ప్రజలు కోరుతున్నారు. (వి. వి)

టంగుటూరులో పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం

మంత్రి సాగిసూర్యనారాయణచే

ఒంగోలు నవంబరు 10

రు. 25 వేల ఖర్చుతో టంగుటూరులో నిర్మించిన పాఠశాల భవనానికి దేవాదాయ మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణ రాజు నిన్న ప్రారంభోత్సవం చేశారు.

ఆనంతవరం గ్రామానికి చెందిన తెలుగు పురం వాసులు 60 మంది భూమి లేని నిరుపేదలకు బంజరు భూమి పట్టాలను పొందా ఆయన పంపిణీ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నిక చేసిన టంగుటూరు ఉత్తమ మహిళా మండలికి పోత్సాహక బహుమతులను అయన అందజేశారు.

ఈ సందర్భంగా జరిగిన ఉత్సవంలో మంత్రి ప్రసంగిస్తూ, 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని గూర్చి గ్రామీణ ప్రజలకు తెలియజెప్పాలని, ఈ కార్యక్రమం అమలులో అధికారులను పాత్రిడిచేయాలని ప్రజా ప్రతినిధులకు అయన విజ్ఞప్తి చేశారు

ఈ ఉత్సవానికి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పోతుల చెంచయ్య అధ్యక్షతవహించారు

కవిపావనాల కార్యక్రమం క్రింద టంగుటూరు గ్రామంలో 260 మంది భూమిలేని పేదలకు త్వరలో ఇళ్ళస్థలాలను పట్టాలు యివ్వడం జరుగుతుందని అయన తెలిపారు.

శాసనసభ్యుడు శ్రీ అరేటి కోటయ్య ఒంగోలు సమితి అధ్యక్షుడు శ్రీ కె. రామలింగారెడ్డిలు కూడా ప్రసంగించారు.

అంతకుముందు మంత్రి చెన్నకేశవ స్వామి దేవాలయం, నాగేశ్వరస్వామి దేవాలయాలను సందర్శించారు.

సాంస్కృతి పాఠశాలను ప్రారంభించాలని దర్శకులు కోరిన విషయాన్ని ప్రస్తావిస్తూ నాగేశ్వరస్వామి దేవాలయానికి వ్రత సంవత్సరం వచ్చే అదాయంలో 20 వేలు మిగులు వున్నందున అ ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుందని అయన తెలిపారు

బ్రాంచ్ దేవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ యం. రామచంద్రరావు వందన సమర్పణ చేశారు.

రేడియో

గురువారం నవంబరు 13

శక 1897 కార్తీక 22

హైదరాబాద్ (ఎ)

403.4 మీ. (740 కి. హె.)

6.00 వందే మాతరం ; 6.10 భక్తి రంజని - తరంగం; 7.15 సంస్కృత వరిచయం - శేషవసంతం నరసింహశాస్త్రి; 7.30 లలితసంగీతం-పుష్పలతా దత్తాత్రేయ 7.45 సంగీత సుధ - జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం - గానం; 11.45 మాధ్యమిక పాఠశాలకు; 12.05 ఎస్. లలితకుమారి - వీణ; 12.20 హిందీ పాఠం; 1.10 చిత్ర వీణ - సుగుణసుందరి కథ, శ్రీదేవి, శారద; 1.30 గ్రామలక్ష్మి- "ఎల్లమ్మ" రూపకము; 5.30 ఎస్. లలిత కుమారి - వీణ; 6.30 గ్రామసీమలు బుర్రకథ, దరలు, వాతావరణం; 7.45 చిత్రసీమ- మాయనిపుమత, తిక్క శంకరయ్య జాతకాలు, తులాభారం; 8.15 లలిత సంగీతం - బి. కోటారాణి; 8.30 గీతమాలిక; 8.35 జానపదగేయాలు- ఎమ్ ఎ మంగమ్మ, జి రాజమణి; 9.15 కర్ణాటక సంగీతం - ఎ. ఎస్. బాలసుబ్రహ్మణ్యం - గానం. 9.40 రసమంజరి; 10.00 జాతీయ రూపక కార్యక్రమము; 10.30 ప్రసార సమాప్తి.

విజయవాడ

6.00 వందే మాతరం, శుభోదయం ప్రసార వివిధాలు; 6.05 భక్తిరంజని - దేశభక్తి గీతాలు, దీక్షితదాసు కీర్తనలు; 7.15 సంస్కృత పరిచయం; 7.30 ఫిల్మ్ సంగీతం - (భక్తి గీతాలు) సతీసక్కుబాయి; 7.45 సంగీత శిక్షణ - (జానియర్లకు); 11.45 మాధ్యమిక పాఠశాలకు; 12.05 జాన్ హిగ్గిన్స్ - గానం; 1.20 చిత్రతరంగిణి- అమ్మాయిలూ జాగ్రత్త అన్నదమ్ముల కథ, బాబు; 2.10 కంఠంపాటి ఏడుకొండలు - నాదస్వరం; 6.30 హైదరాబాదీ వలె; 6.30 యువవాణి; 7.45 జానపదగేయాలు; 8.10 "వాన్నా - పొగడ"; 9.15 అంగ్ల ప్రసంగం- ప్రొఫెసర్ ఇ. ఆర్ శ్రీకృష్ణ శర్మ; 10.00 జాతీయ రూపకకార్యక్రమం; 10.30 ప్రసార సమాప్తి.

విశాఖపట్టణం

382.6 మీ. (936 కి. హె.)

ప్రసారము - 1

6.00 వందేమాతరం. మంగళధ్వని. 6.05 భక్తిరంజని- నిరాశోదరి (శ్రీ) వరాహలక్ష్మీనృసింహ, హనుమప్రసాదు; 6.30 పుష్పాంజలి భక్తిగీతాలు; 7.30 ఎమ్. ఎస్ సుబ్బలక్ష్మి- గానం.

ప్రసారము - II

12.05 మధుసంజరి; 1.20 సమరిమ; (1.11 ప్రసారాలలో మిగిలా కార్యక్రమాలు విజయవాడ వలె)

ప్రసారము III

7.45 సుమోరంజని - శ్రోతలు కోరిన పాటలు; 8.15 బాటిక; 10 తాలాలపిన నూతన. ప్రసారం సమాప్తి

(మిగిలా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

కడప

383.- మీ. (90 కి. హె.)

ప్రసారము

6.05 వందేమాతరం; 6.10 సుప్రభాతం 7.45 సంగీతామృతం - ముసిరి సుబ్రహ్మణ్య అయ్యర్ - గానం; 8.[illegible] దర్శనమిచ్చి శేషగిరిరావు- గానం;

ప్రసారము - 1

1.00 కర్ణాటక సంగీతం - చిట్టిబాబు - వీణ; 1.10 చిత్రజగత్తు - ఎనిడి మనమలు, పవిత్ర బంధం, పూజ వలం;

ప్రసారము II

6.30 కర్ణాటక సంగీతం - దర్శనమిచ్చి శేషగిరిరావు - గానం; 7.45 మరుగు వస్త్రలు ఉయ్యాల జంపాల, పిచ్చిపిచ్చి, రాజి కోడలు, నమ్మకం బంటు;

(మిగిలా కార్యక్రమాలు హైదరాబాదీ వలె)

మార్కెట్ దరలు

విజయవాడ, నవంబరు 11

విజయవాడ అసిస్టెంట్ డైరెక్టరు ఆఫ్ మార్కెటింగ్ నేడు అందజేసిన 10.11.75 నాటి లోకు దరలు (క్వింటాల్‌నకు సంచి బస్తాలు,వన్నులు మినహా)

ధాన్యం

	నెల్లు	అక్కుపట్టు
విజయవాడ	12-68	100-00

బియ్యం

విజయవాడ	205-00	170-00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	170-00	200-00
రాజమండ్రి	—	—
గుంటూరు	172-00	200 00
	పెసలు	శనగలు
విజయవాడ	198-00	210.00
రాజమండ్రి	—	—
గుంటూరు	185-00	195-00

వేరుశనగ

	పప్పు	నూనె
విజయవాడ	—	705-00
నంద్యాల	—	—

బెల్లం

	1వ రకం	2వ రకం
అనకాపల్లి	200 00	253 00
అడివిపల్లిగూడెం	215-00	285-00

ధనియాలు

విజయవాడ	520-00

పసుపు

	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	—	—
కడప	—	—

మిర్చి

	1వ రకం	2వ రకం
గుంటూరు	1400-10	1425-00

ప్రత్తి

	పారం	లక్ష్మి
అదోని	—	—
పామర్రు	—	—

చింతపండు

	1వ రకం	2వ రకం
విజయవాడ	210-00	200 00

కొబ్బరికాయలు

(1000) కొత్తవి పాతవి

విజయవాడ	740-0	840-00
పాలకొల్లు	600.00	700-00

గ్రోమోర్‌లో గల పోషకపదార్థాలను లెక్కపెట్టి చూడండి



56% పోషకపదార్థాలు

63% పోషకపదార్థాలు

గ్రోమోర్ పోషకపదార్థాలను అత్యధిక పాళ్లలో కలిగి అధిక దిగుబడులను యివ్వగల కాంప్లెక్స్ ఎరువులని గమనించ గలరు

గ్రోమోర్ 28-28-0 మరియు గ్రోమోర్ 14-35-14 మీకు మంచి ఫలితాలను ఇవ్వగలవు-ఎందువల్లనంటే

* ప్రతి గ్రోమోర్ బస్తాలోనూ పోషక పదార్థాల సంఖ్య ఎక్కువ. నత్రజని ఫాస్పరము అధిక పాళ్లలోను మరియు సమ పాళ్లలోను కలిగి తయారుకాబడుతున్న ముఖ్యమైన కాంప్లెక్స్ ఎరువు గ్రోమోర్ 28-28-0. ఇందులోగల మొత్తం పోషక పదార్థముల విలువ 56 శాతం.

అధిక పాళ్లలో ఫాస్ఫేటు కలిగినటువంటి మంచి కాంప్లెక్స్ ఎరువు గ్రోమోర్ 14-35-14. ఇందులోగల మొత్తం పోషకాహార విలువ 63 శాతం.

* పోషకపదార్థాలను అత్యధిక పాళ్లలో కలిగి వున్నందువల్ల వేయవలసిన గ్రోమోర్ మోతాదులు తక్కువ. కాబట్టి రవాణాకు, నిల్వ చేయుటకు మరియు పొలములో వేయుటకు అగు ఖర్చులలో అదా చేయవచ్చు.

* గ్రోమోర్ గుళికల రూపంలో వున్నందువల్ల సులభంగా, వ్యర్థాకాకుండా పొలంలో చెదజల్లుటకు, గాడ్రుతోనూ యితరత్రా వేయుటకు వీలవుతుంది కాబట్టి కూలీలకగు ఖర్చుమీద అదా చేయవచ్చు.

* గ్రోమోర్‌లో గల నత్రజని, ఫాస్ఫేటు ఎక్కువగా నీటిలో కరిగేందుకు దూరంగా వ్యాప్తిచెందేందుకు తోడ్పడుతుంది కాబట్టి మొక్కల వేళ్లు త్వరితంగా అభివృద్ధి చెంది భూమిలోని పోషక పదార్థాలను, నీటిని సమర్థవంతంగా వినియోగించుకోగలవు.

* ఏ విధంగా చూచినా రూడా గ్రోమోర్ ఎరువులు మంచి ఫలితాన్ని లాభాలను చేకూర్చుతాయి.

వ్యవసాయ విషయాలలో ఉచిత సలహాలకు వ్రాయండి :
కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-500 003

AIYARS-CF-525 TL

గ్రామ పంచాయతీ కార్యాలయము-కొల్లూరు

Roc. No. 127 / 75 - A1 Dt. 10-11-1975

టెండరు నోటీసు

తేనాలి తాలూకా కొల్లూరు గ్రామ పంచాయతీఏరియాలో యీ దిగువ నుదహరించిన బడిన పనులు చేయుటకుగాను పంచాయతీ రిజిష్టర్డు కాంట్రాక్టర్సు వద్ద నుండి సీల్డు టెండర్లు గ్రామ పంచాయతీ కార్యనిర్వహణాధికారిగారిచే గ్రామ పంచాయతీ ఆఫీసు నందు 25-11-1975 వ తేదీ సాయంత్రం 5.00 గంటల వరకు తీసుకొనబడును అదే రోజు సాయంత్రం 5.30 విశాల వరకు హాజరైన టెండరుదార్ల సమక్షమున వచ్చిన టెండర్లు తెరవబడును ప్రతి పనికి 5 శాతం ధరావతు చెల్లించవలయును. ఇతర వివరములు మరియు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

క్రమ సంఖ్య	పని పేరు	కాలపరిమితి నెలలు	అంచనా విలువ రూ.
1.	మెటలు రోడ్లు వేయుట	11	రూ 42,500/-లు
2.	రబ్బీసు రోడ్లు వేయుట	9	10,000/-లు
3.	మంచినీటి బావులు వేయుట	8	4,350/-లు
4.	మంచినీటి బావుల పీకి మరల వేయుట	2	640/-లు

యం. వాగేశ్వరరావు (బి. కాం.)
కార్యనిర్వహణాధికార